జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 9 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 264 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# అన్నీ ఆయనే... అంతా ఆయనే

- టీడీపీలోకి అయినా..ఆ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినా ఫ్యూచర్ లీడర్ లోకేశే.
- ఈ విషయంలో అందరికీ క్లారిటీ ఉంది. అందుకే ఇప్పటికే సొంత పార్టీ నేతలు ఆయన డిప్యూటీ సీఎం అని, సీఎం అని ఎలివేషన్ ఇస్తున్నారు
- బీజేపీ పెద్దలు కూడా ప్రయారిటీ ఇస్తున్నారు
- అయినా లోకేశ్ అవసరం లేని హడావుడి చేయట్లేదు.



**విజయవాడ**

లోకేశ్.. చంద్రబాబు వారసుడిగా పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఆయన తనను తానూ లీడర్‌గా ప్రూవ్ చేసుకునే విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కావడం లేదు. ఏపీకి నిధులు రాబట్టే విషయంలోనైనా.. అపోజిషన్‌కు కౌంటర్ ఇవ్వడంలోనైనా..చివరికి ఏపీ, తెలంగాణ మధ్య ఉన్న వాటర్ ఇష్యూస్‌పై కూడా తన వెర్షన్ ఏంటో వినిపించి..ఆయన సెంట్రిక్‌గా చర్చ జరిగేలా చేశారు లోకేశ్.మామూలుగా అయితే పారిశ్రామిక వేత్తలతో భేటీ అయినా.. సింగపూర్ పర్యటనకు వెళ్లి పెట్టుబడులు తెచ్చినా సీఎం చంద్రబాబు మీడియా ముందుకు వచ్చి..ఎన్ని పెట్టుబడులు తెచ్చామో..ఎక్కడెక్కడ - మిగతా3లో



# మాజీ సైనికుడి భూ వివాదంపై విచారణ జరిపించండి

- ముఖ్యంగా అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి
- రెవెన్యూ శాఖలో ముఖ్య కార్యదర్శి స్థాయిలోనూ ఇందులో ప్రమేయం ఉందన్న ఆరోపణలు వెలువడుతున్నాయి
- 'ఫ్రీహోల్డ్ భూముల స్వాధీనం వంటి వివాదాస్పద ఘటనల పట్ల తీవ్ర ఆందోళన చెందిన విషయాన్ని లేఖలో రాశాను.

**విశాఖపట్నం**

మాజీ సైనికుడి భూ వివాదం, విశాఖలో ల్యాండ్ గ్రాబింగ్, రెవెన్యూ సంబంధిత భూములపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపించాలని కోరుతూ సీఎం చంద్రబాబుకు శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ గురువారం లేఖ రాశారు. ఎండాడలో మాజీ సైనికుడి భూవివాదంపై విచారణ కోరుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెవెన్యూ మంత్రికి సైతం ఆయన లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. 'ఎండాడలో మాజీ సైనికుడి భూవివాదంపై విచారణ కోరుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెవెన్యూ మంత్రికి సైతం ఆయన లేఖ రాశారు. 'ఫ్రీహోల్డ్ భూముల - మిగతా3లో



## ఎస్సీఓ సదస్సుకు రండి.. ప్రధాని మోదీకి చైనా ఆహ్వానం

- 2020లో గల్వాన్ లోయలో జరిగిన హింసాత్మక ఘర్షణల తర్వాత ప్రధాని మోదీ తొలిసారి చైనాలో పర్యటించనున్నారు.
- ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో టియాంజిన్‌లో ఎస్సీఓ సదస్సు
- కాగా గల్వాన్ ఘర్షణల అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి

## అమెరికాకు షాకిచ్చిన భారత్

- ఆయుధ కొనుగోలు ఒప్పందాలకు తాత్కాలికంగా బ్రేక్
- డొనాల్డ్ ట్రంప్ అదనంగా 25 శాతం సుంకాలను విధించడంతో ప్రతిగా ఈ నిర్ణయం
- తాజా పరిణామాలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు గత కొన్ని దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి పడిపోయాయి




## 'ఉజ్వల' కొనసాగింపు, సాంకేతిక విద్యకు 'మెరిట్' స్కీమ్..

- కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు
- 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను ఇందుకోసం రూ.12,000 కోట్లు
- ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ సిలిండర్‌ను కేంద్రం సబ్సిడీపై అందిస్తోంది.
- దేశ వ్యాప్తంగా 10.33 కోట్ల లబ్ధిదారులకు ప్రయోజనం

# 14 మంది ఎస్‌పీఎస్ అధికారులకు ఐపీఎస్‌లుగా పదోన్నతి

**అమరావతి**

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖకు చెందిన 14 మందికి ఐపీఎస్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ..కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐపీఎస్‌లుగా ఎన్నికైనా అభ్యర్థులు ఒక సంవత్సరం పాటు ప్రొబేషన్‌లో ఉండాలని సూచించింది. యూపీఎస్సీ ఛైర్మన్ అధ్యక్షతన పదోన్నతి కమిటీ పదోన్నతులకు ఆమోదం తెలిపింది. 2010 గ్రూప్–1 బ్యాచ్‌కు చెందిన చౌడేశ్వరి, లక్ష్మీనారాయణ, ఈశ్వర్‌రావు, హిమావతి, లావణ్య లక్ష్మి, వెంకటరత్నం, లత మాధురి, సురేష్ బాబు, కరీముల్లా షరీఫ్, సత్తిబాబు, సుప్రజ, కృష్ణ ప్రసన్న, శ్రీనివాస్, కె.శ్రీనివాస్‌లకు కన్ఫర్డ్ ఐపీఎస్‌లుగా పదోన్నతి ఇచ్చింది. దీనికి సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఇవాళ కమిటీ విడుదల చేసింది.




# ఆ ఐదుగురిపైనే భారమంతా

- ప్రజల మధ్యకు వెళ్లేందుకు అన్ని రకాల వైయస్ జగన్మోహన్ రెడ్డి సన్నాహాలు
- వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా పోరాటాలకు సిద్ధమవుతున్నారు.
- యువతకు ప్రాధాన్యం ఇస్తూ కార్యవర్గాలను నియమిస్తున్నారు
- కూటమి దూకుడుగా ఉన్న నేపథ్యంలో యువ నేతలకు అవకాశం ఇవ్వడం ద్వారా.. ధీటుగా ఎదుర్కొంటారని ఆలోచన చేస్తున్నారు.



**విజయవాడ**

వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా పోరాటాలకు సిద్ధమవుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న క్రమంలో.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు సిద్ధపడుతున్నారు. ప్రజల మధ్యకు వెళ్లేందుకు అన్ని రకాల సన్నాహాలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో పార్టీలో మిగతా నాయకులను క్రియాశీలకం చేస్తున్నారు. అందులో భాగంగా యువతకు ప్రాధాన్యం ఇస్తూ కార్యవర్గాలను నియమిస్తున్నారు. కూటమి దూకుడుగా ఉన్న నేపథ్యంలో యువ నేతలకు అవకాశం ఇవ్వడం ద్వారా.. ధీటుగా ఎదుర్కొంటారని ఆలోచన చేస్తున్నారు. అందుకే యువజన విభాగాన్ని మరింత పటిష్టం చేశారు జగన్. యువజన విభాగానికి కొత్తగా ఐదుగురు యువనేతలను వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించారు. ఈ మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్లు గా అన్నం రెడ్డి అదీప్ రాజు, కారుమూరి సునీల్ కుమార్, పేర్ని కిట్టు, భూమన అభినయ్ రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నియామకం అయ్యారు. వారికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లాలకు బాధ్యులుగా నిర్మించారు. - మిగతా3లో




## 'ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే.. మీపై మేం దాడి చేస్తాం

- ఈసీకి రాహుల్‌గాంధీ వార్నింగ్
- ఇది కేవలం తన గొంతుక కాదు.. యావత్ హిందుస్థాన్ గొంతుక
- లోక్‌సభ ఎన్నికల్లో భారీగా అవకతవకలు జరిగాయి
- ఎన్నికల మోసం ఫిర్యాదుపై తన నుంచి ఈసీ అఫిడవిట్ కోరింది
- తాను ఇప్పటికే లోక్‌సభలో రాజ్యాంగంపై ప్రమాణం చేశా
- రాజ్యాంగ మౌలిక సూత్రం 'ఒక వ్యక్తి, ఒక ఓటు'
- ఎన్నికల కమిషన్ రాజ్యాంగం కోసం పనిచేయాలి.. బీజేపీ కోసం కాదు

# వైసీపీకి, వైఎస్సార్‌కు సంబంధం లేదు

- షర్మిలా హాట్ కామెంట్స్
- కూటమి ప్రభుత్వం వైసీపీపై కోపాన్ని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల మీద చూపిస్తుంది
- తెలుగు ప్రజల గుండెల్లో ఆయనది చెరగని ముద్ర
- చివరి క్షణం దాకా తన జీవితాన్ని ప్రజల కోసమే త్యాగం చేసిన ప్రజా నాయకుడు




**విజయవాడ**

ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం వైసీపీపై కోపాన్ని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల మీద చూపిస్తుందని ఆరోపించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడారు. అసలు వైసీపీకి, వైఎస్సార్‌కు ఏం సంబంధం అని నిలదీశారు. మహానేత వైసీపీ పేరు పెట్టినంత మాత్రాన ఏమైనా ఆయన వారి సొత్తా.. లేక పేటెంట్ రైటా అని షర్మిలా ప్రశ్నించారు. వైఎస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక గొప్ప ముఖ్యమంత్రి అని గుర్తు చేశారు. చివరి క్షణం దాకా తన - మిగతా3లో

# అమెరికాకు షాకిచ్చిన భారత్..

అగ్రరాజ్యం అమెరికాకు భారత్ షాకిచ్చింది. అమెరికాతో కీలకమైన ఆయుధ కొనుగోలు ఒప్పందాలకు భారత్ తాత్కాలికంగా బ్రేకులు వేసింది. భారత ఎగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనంగా 25 శాతం సుంకాలను విధించడంతో ప్రతిగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు రాయిటర్స్ ఓ కథనం ప్రచురించింది. తాజా పరిణామాలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు గత కొన్ని దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. భారత్ తాజాగా తీసుకున్న అనూహ్య నిర్ణయంతో సుమారు 3.6 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.30 వేల కోట్లు) విలువైన రక్షణ ఒప్పందాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఇందులో భారత సైన్యం కోసం స్ట్రైకర్ యుద్ధ వాహనాలు, జావెలిన్ యాంటీ-ట్యాంక్ క్షిపణులతోపాటు, నౌకాదళం కోసం ఆరు బోయింగ్ పీ-8%×% గూఢచార విమానాల కొనుగోలుకు సంబంధించిన ఒప్పందాలు కూడా ఉన్నాయి. ఈ ఒప్పందాలను ఖరారు చేసేందుకు భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్వరలో వాషింగ్టన్‌లో పర్యటించాల్సి ఉండగా తాజా నిర్ణయంతో ఆ పర్యటన రద్దయినట్టు సమాచారం. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్‌తో యుద్ధానికి భారత్ ఆర్థికంగా పరోక్షంగా సహకరిస్తోందని ఆగస్టు 6న డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. దాన్ని కారణంగా చూపుతూ భారత ఎగుమతులపై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారు. దాంతో మొత్తం సుంకాలు 50 శాతానికి చేరాయి. అయితే ట్రంప్ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా, ఐరోపా దేశాలు కూడా తమ ప్రయోజనాల కోసం రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్నాయని, తమను మాత్రమే



అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించింది. అమెరికా గనుక రష్యాలా సమాన ధరకు చమురును సరఫరా చేస్తే, రష్యా నుంచి దిగుమతులు తగ్గించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని భారత్ తెలిపింది. ట్రంప్ బెదిరింపు ధోరణి, దేశంలో పెరుగుతున్న అమెరికా వ్యతిరేక జాతీయవాదం కారణంగా ప్రధాని మోదీకి ఈ విషయంలో రాజకీయంగా ముందుకు వెళ్లడం కష్టంగా మారిందని, అందుకే తాజా నిర్ణయం తీసుకున్నారని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే ప్రస్తుతానికి ఇరుదేశాల మధ్య రక్షణ భాగస్వామ్యం, నిఘా సమాచార మార్పిడి, సంయుక్త సైనిక విన్యాసాలు యథా విధిగా కొనసాగుతున్నాయని భారత అధికారులు తెలిపారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా ఉన్న భారత్.. ప్రధానంగా రష్యాపై ఆధారపడినా ఇటీవలి కాలంలో ఫ్రాన్స్, ఇజ్రాయెల్, అమెరికా నుంచి కొనుగోళ్లను పెంచింది.

# అభ్యంతరాలు చెప్పడానికి ఆలస్యమెందుకు?.. రాహుల్‌కు ఈసీ ప్రశ్న

**ఇంటర్నెట్ డెస్క్:** భాజపా, ఎన్నికల సంఘం కలిసి ఎన్నికల్లో 'భారీ నేరపూరిత మోసానికి' పాల్పడ్డాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న సంచలన ఆరోపణలపై ఎలక్షన్ కమిషన్ ఆగ్రహం వ్యక్తంచేసింది. బిహార్‌లో 65 లక్షల ఓట్లను తొలగిస్తున్నామని తాము ఆగస్టు 1న ప్రకటన విడుదల చేసినా.. మార్పులు చేర్పులపై ఇప్పటివరకు ఏ పార్టీ తమను సంప్రదించలేదని ఈసీ స్పష్టం చేసింది. ఓట్ల తొలగింపుపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం ముసాయిదాపై ఇంతవరకు ఎటువంటి అభ్యంతరాలు నమోదు చేయలేదని పేర్కొంది. అభ్యంతరాలు చెప్పడానికి ఆయన ఎందుకింత ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించింది. తాము విడుదల చేసిన ఓట్ల తొలగింపు ముసాయిదాపై తన అభ్యంతరాలను రాహుల్ గాంధీ ఇప్పుడు కాకుండా ఎప్పటిలాగే బిహార్ ఎన్నికలు పూర్తయ్యాక మాత్రమే ఇస్తారేమోనని ఈసీ వ్యంగ్యాస్త్రాలు విసిరింది. ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, హరియాణా, కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల సమయంలో జరిగిన ఓట్ల చోరీ గురించి రాహుల్ గాంధీ ఎన్నికల సంఘాన్ని హెచ్చరించిన అనంతరం ఈసీ ఈ వ్యాఖ్యలు చేసింది.

ఎన్నికల రిగ్గింగ్‌కు సంబంధించి రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు తగిన ఆధారాలు సమర్పించాలని ఎన్నికల కమిషన్ రాహుల్‌ను సవాల్ చేయడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. మహారాష్ట్ర, హరియాణా మొదలైన ప్రాంతాల్లో ఎన్నికల సమయంలో అవకతవకలు జరిగినట్లు పేర్కొన్న వెంటనే ఈసీ ఆ విషయంలో దర్యాప్తు చేయడం మానేసి.. రాహుల్‌గాంధీ తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని దబాయిస్తోందన్నారు. అసలు




దర్యాప్తే చేయనప్పుడు ఆయన వాదనలు తప్పని ఎన్నికల కమిషన్‌కు ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. తాము సమర్పించిన ఆధారాలు ఈసీ ముందే ఉన్నాయని.. వాటిని పరిగణలోకి తీసుకొని దర్యాప్తు చేయాలని సూచించారు. తాము ఆందోళన వ్యక్తంచేస్తోంది కేవలం ఒక పార్టీ గురించి మాత్రమే కాదని.. దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థ గురించని ఆమె పేర్కొన్నారు.

ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోండి: రాహుల్ గాంధీ

రాజ్యాంగ విలువలను అపహాస్యం చేసేటప్పుడు, రాజ్యాంగంపై దాడి చేసేటప్పుడు ఎన్నికల అధికారులు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలని రాహుల్ గాంధీ హెచ్చరించారు. ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడిన వారిని పట్టుకోవడానికి ఎక్కువ సమయం పట్టినా.. ఎప్పటికైనా తప్పనిసరిగా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. తాను చేస్తున్న ఆరోపణలపై ప్రమాణం చేయాలని ఈసీ చేస్తున్న డిమాండ్‌ను తిప్పికొట్టారు. తాను ఇప్పటికే ఎంపీగా పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగంపై ప్రమాణం చేశానన్నారు.

# వృద్ధుడు.. నలుగురు మహిళలు..
# ఇవేం ట్విస్టులు రా సామీ!

**ముంబై:** సైబర్ నేరాలపై ప్రభుత్వాలు, పోలీసులు అవగాహన కల్పిస్తున్నప్పటికీ.. సైబర్ మోసగాళ్ల చేతిలో అమాయకులు సులభంగా మోసపోతునే ఉన్నారు. దేశంలో రోజురోజుకు ఇలాంటివి అనేక ఘటనలు వెలుగుచూస్తున్నాయి. యువతే కాదు.. వృద్ధులు సైతం వలపు వలలో పడుతున్నారు. వారి బలహీనతల్ని ఆసరాగా చేసుకుని నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. తాజాగా ముంబైలో 80 ఏళ్ల వ్యక్తి ఫ్రెండ్ రిక్వెస్ట్ అంగీకరించి.. సైబర్ మోసానికి గురై రూ.9 కోట్లు పోగొట్టుకున్నాడు. ముంబైకి చెందిన వృద్ధుడు 2023 సంవత్సరం ఏప్రిల్ నెలలో ఫేస్‌బుక్‌లో షార్వి అనే మహిళకు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపించగా.. ఆ రిక్వెస్ట్ అంగీకరించలేదు. అయితే, కొన్ని రోజుల తర్వాత షార్వి ఖాతా నుంచి ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది. దీంతో ఆ వృద్ధుడు అంగీకరించాడు. ఇద్దరూ చాటింగ్ ప్రారంభించారు. ఫోన్ నెంబర్లు కూడా ఇచ్చి పుచ్చుకున్నారు. అప్పుడే అసలు కథ మొదలైంది. తన భర్త నుంచి దూరమై పిల్లలతో ఉన్నట్లు నాటకానికి తెర తీసింది. ప్రస్తుతం తన పిల్లలు అనారోగ్యంతో ఉన్నారని.. తనకు కొంత డబ్బు అవసరం అంటూ వాపోయింది. దీంతో కరిగిపోయిన ఆ వృద్ధుడు నగదును పంపించాడు. ఈ క్రమంలో కొన్ని రోజుల తర్వాత కవిత అనే మహిళ వాట్సాప్‌లో మెసేజ్‌లు పంపడం ప్రారంభించింది. షార్వి స్నేహితురాలిగా పరిచయం చేసుకున్న ఆమె. ఆ వృద్ధుడికి అసభ్యకర సందేశాలు పంపడం ప్రారంభించింది. అనంతరం డబ్బు డిమాండ్ చేయడం మొదలుపెట్టింది. ఇదిలా ఉండగా.. మరో ట్విస్ట్ చోటుచేసుకుంది. షార్వి సోదరి నంటూ మరో మహిళా దినాజ్ సందేశాలు పంపించడం మొదలు పెట్టింది. షార్వి చనిపోయిందని.. ఆస్పత్రి బిల్లు చెల్లించాలని స్క్రీన్ షాట్‌లు




కూడా పంపించింది. దీంతో ఆ వృద్ధుడు డబ్బులు పంపించాడు. అనంతరం తిరిగి దినాజ్‌ను డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరాడు. దీంతో ఆమె ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది. ఇదిలా సాగుతుండగా.. ఇంతలోనే జాస్మిన్ అనే మరో మహిళ మెసేజ్ పంపించింది. దినాజ్ స్నేహితురాలినంటూ సాయం చేయాలని అభ్యర్థించింది. దీంతో ఆమెకు కూడా ఆ వృద్ధుడు డబ్బు పంపించాడు. ఇలా ఏప్రిల్ 2023 నుంచి జనవరి 2025 వరకు రూ. 8.7 కోట్లు పంపించాడు. ఇంతటితో ఆ వృద్ధుడు ఆగలేదు.. ఇక ఖాతాలో నగదు అయిపోవడంతో కోడలి దగ్గర రూ.2లక్షలు అప్పుతీసుకున్నాడు. మరింత డబ్బు కావాలంటూ ఆ మహిళలు కోరడంతో కుమారుడి దగ్గర కూడా రూ. 5 లక్షలు అడిగాడు. దీంతో అనుమానం వచ్చి కొడుకు తండ్రిని నిలదీయగా.. ఆ డబ్బు ఎందుకు అవసరమో చెప్పాడు. దీంతో అసలు విషయం బయటపడింది. చివరికి మోసపోయానని తెలుసుకున్న ఆ వృద్ధుడు ఆస్పత్రి పాలయ్యాడు. మోసంపై జూలై 22న సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు నమోదైంది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. వృద్ధుడిని మోసం చేసిన నలుగురు మహిళలు తెలిసిన వారై ఉండవచ్చని అనుమానిస్తున్నారు.

## ఎస్సీఓ సదస్సుకు రండి..
## ప్రధాని మోదీకి చైనా ఆహ్వానం



భారత్ - చైనా దేశాల మధ్య సంబంధాల విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ నెలాఖరులో టియాంజిన్ నగరంలో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ కి శుక్రవారం చైనా అధికారికంగా ఆహ్వానం పలికింది. 2020లో గల్వాన్ లోయలో జరిగిన హింసాత్మక ఘర్షణల తర్వాత ప్రధాని మోదీ తొలిసారి చైనాలో పర్యటించనున్నారు. ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో టియాంజిన్‌లో ఎస్సీఓ సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు భారత ప్రధాని మోదీ హాజరుకానున్న విషయాన్ని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గువో జియాకున్ బీజింగ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ధృవీకరించారు. కాగా గల్వాన్ ఘర్షణల అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దాదాపు నాలుగేళ్ల పాటు సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగాయి. అయితే ఇటీవల వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ విషయంలో ఇరుదేశాల మధ్య ఒక అంగీకారం కుదరడంతో ప్రతిష్టంభన వీడింది. ఈ సానుకూల వాతావరణంలోనే ప్రధాని మోదీ పర్యటన ఖరారైంది. 2019 తర్వాత మోదీ చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం. ఈ పర్యటనకు ముందు ఇరు దేశాల మధ్య సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చేందుకు ఉన్నతస్థాయి సమావేశాలు జరిగాయి. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఇటీవలే చైనాలో పర్యటించారు. ముఖ్యంగా ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరిని విడనాడాలని, లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అజిత్ దోవల్ ఎస్సీఓ భద్రతా సలహాదారుల సమావేశంలో గట్టిగా చెప్పారు. కాగా భారత్, చైనా, రష్యా, పాకిస్థాన్ సహా మొత్తం పది దేశాలు సభ్యులుగా ఉన్న షాంఘై సహకార సంస్థను 2001లో స్థాపించారు. ఈ ఏడాది టియాంజిన్‌లో జరిగే సదస్సు ఎస్సీఓ చరిత్రలోనే అతిపెద్ద సదస్సుగా నిలవనుందని చైనా వెల్లడించింది. సుమారు 20 దేశాల అధినేతలు, 10 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొననున్నారు.

## 'ఉజ్వల' కొనసాగింపు,
## సాంకేతిక విద్యకు 'మెరిట్' స్కీమ్..



**ఇంటర్నెట్ డెస్క్:** ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకాన్ని కొనసాగించేందుకు ఆమోదం తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఇందుకోసం రూ.12,000 కోట్లు కేటాయించింది. సాంకేతిక విద్యా సంస్థల అభివృద్ధికి 'మెరిట్' పథకానికి ఆమోదం తెలిపిన కేంద్ర క్యాబినెట్.. ఇందుకోసం రూ.4,200 కోట్లు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ సిలిండర్‌ను కేంద్రం సబ్సిడీపై అందిస్తోంది. దీన్ని 2025-26 ఆర్థిక సంవత్సరానికి కొనసాగించేందుకు కేంద్రం నిర్ణయించగా.. దేశ వ్యాప్తంగా 10.33 కోట్ల లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుంది. సాంకేతిక విద్యా అభివృద్ధికి 'మెరిట్' పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం రూ.4,200 కోట్లు కేటాయించింది. 275 సాంకేతిక విద్యా సంస్థల్లో దీనిని అమలు చేయనున్నారు. నైపుణ్యాలు, ఉపాధి అవకాశాల పెంపు ప్రధాన లక్ష్యంగా చేపడుతున్న ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 7.5 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నట్లు అంచనా. వీటితోపాటు అస్సాం, త్రిపురలకు రూ.4,250 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, తమిళనాడులో మరక్కానం-పుదుచ్చేరి నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

## 'ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే..
## మీపై మేం దాడి చేస్తాం'..

భారత ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కుపై మీరు దాడిచేస్తే, మీపై మేం దాడి చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల సంఘంను హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికల్లో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శుక్రవారం బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో నిర్వహించిన నిరసన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. ఇది కేవలం తన గొంతుక కాదని, యావత్ హిందుస్థాన్ గొంతుక అని స్పష్టం చేశారు. ఎన్నికల మోసం ఫిర్యాదుపై తన నుంచి ఈసీ అఫిడవిట్ కోరిందని, కానీ తాను ఇప్పటికే లోక్‌సభలో రాజ్యాంగంపై ప్రమాణం చేశానని రాహుల్ గుర్తుచేశారు. రాజ్యాంగ మౌలిక సూత్రం 'ఒక వ్యక్తి, ఒక ఓటు' అని, ఈసీ అధికారులు దానిపైనే దాడి చేస్తున్నారని విమర్శించారు. మీరు పేదలపై దాడి చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఎన్నికల్లో మోసం చేసి సులభంగా తప్పించుకోవచ్చని అనుకుంటే పొరపాటని, సమయం పట్టినా మిమ్మల్ని ఒక్కొక్కరిగా పట్టుకుంటామని రాహుల్ వార్నింగ్ ఇచ్చారు. బెంగళూరు సెంట్రల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఒక్క మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌పై మాత్రమే తాము దృష్టి సారించామని, అక్కడ బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయని రాహుల్‌గాంధీ ఆరోపించారు. మహాదేవపురలో మొత్తం 6.5 లక్షల ఓటర్లు ఉంటే, అందులో 1.25 లక్షల ఓట్లను దొంగిలించారని, అంటే ప్రతి ఆరుగురిలో ఒక ఓటును తారుమారు చేశారని రాహుల్‌గాంధీ చెప్పారు. ఈ మోసం ఐదు ప్రధాన పద్ధతుల్లో జరిగిందని ఆరోపించారు.

**ఇవీ రాహుల్ చెప్పిన అక్రమాలు..**

1. సుమారు 12,000 మంది నకిలీ ఓటర్లు ఐదారు పోలింగ్ బూత్‌లలో ఓటు వేశారు.
2. దాదాపు 40,000 ఓట్లను నకిలీ ఐడీలతో నమోదు చేశారు.
3. ఒకే ఇంటి చిరునామాపై వందల ఓట్లు నమోదు చేశారు. ఒక బీజేపీ నేత ఇంట్లో 40 మంది ఓటర్లు ఉన్నట్లు చూపగా, తాము వెళ్లి చూస్తే అక్కడ ఎవరూ లేరు.
4. దాదాపు 4,000 మంది ఓటర్లకు ఫొటోలు లేవని, ఉన్నా అవి అస్పష్టంగా ఉన్నాయి.
5. ఫారం 6 ద్వారా కొత్తగా చేర్చిన 34 వేల ఓట్లలో చాలామంది 89 నుంచి 95 ఏళ్ల మధ్య వయసు వారే ఉండటం అనుమానాలకు తావిస్తోంది.

వీటిపై రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ రాజ్యాంగం కోసం పనిచేయాలి కానీ బీజేపీ కోసం కాదని హితవు పలికారు. దేశవ్యాప్త ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, పోలింగ్ వీడియో రికార్డింగ్‌లను విడుదల చేస్తే ఈ మోసం కేవలం కర్ణాటకకే పరిమితం కాలేదని, దేశవ్యాప్తంగా జరిగిందని నిరూపిస్తామని రాహుల్ సవాల్ విసిరారు.

# అన్నీ ఆయనే... అంతా ఆయనే...

-మొదటిపేజీ తరువాయి

పరిశ్రమలు ఏర్పాటు చేయబోతున్నారో క్లియర్ కట్‌గా చెప్పేశారు. కానీ ఈసారి చంద్రబాబుకు బదులు లోకేశ్ ప్రెస్‌మీట్ పెట్టి..ఏపీ టు తెలంగాణ.. టీడీపీ టు వైసీపీ వయా జనసేన..ఇలా అన్ని అంశాలపై కన్‌ఫ్యూజన్ లేకుండా క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.సింగపూర్ పర్యటనతో ఏపీకి రూ.45 వేల కోట్ల పెట్టుబడులు రానున్నట్లు చెప్పిన లోకేశ్..జగన్ హయాంలో మధ్య బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌ను పూర్తిగా నాశనం చేశారని ఆరోపించారు. విశాఖను ఐటీ హబ్‌గా డెవలప్ చేయాలనేది తమ ప్లాన్ అని చెప్పుకొచ్చిన ఆయన..ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్, జగన్ అరెస్ట్ ఇలా అన్ని అంశాలను టచ్ చేస్తూ..లోకేశ్ మాట్లాడిన తీరు ఇప్పుడు చర్చకు దారి తీస్తోంది. ఏ విషయంలోనూ హైరాన పడకుండా చాలా జాగ్రత్తగా మీడియాను అడ్రస్ చేశారు యువనేత.పైగా ప్రభుత్వం తరపున అఫీషియల్ వాయిస్‌గా ఇన్ అండ్ అన్ని టాపిక్స్‌పై ఆన్సర్ చేశారు. సెన్సిటీవ్ ఇష్యూగా ఉన్న బనకచర్లపై ఏపీ సర్కార్ స్టాండ్‌ను చెప్పేశారు లోకేశ్. రాజకీయ ప్రయోజనాల కోసమే బనకచర్లపై రాద్ధాంతం చేస్తున్నారన్న ఆయన.. సముద్రంలోకి వెళ్లే మిగులు జలాలను ఉపయోగించుకుంటే తప్పేంటి? అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతులు తీసుకునే తెలంగాణ ప్రభుత్వం నిర్మించిందా అంటూ కీలక వ్యాఖ్యలు చేసి..బీఆర్ఎస్ లీడర్లు ప్రెస్‌మీట్ పెట్టేలా చేశారు. జగన్



అరెస్ట్ ఉంటుందా అంటూ మీడియా ప్రశ్నిస్తే కూడా అరెస్ట్ ఉంటుందని కానీ..అరెస్ట్ చేయమని కాని చెప్పకుండా చట్టం తన పని తాను చేసుకుంటూపోతుందని చెప్పుకొచ్చారు. టీడీపీలోకి అయినా..ఆ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినా ఫ్యూచర్ లీడర్ లోకేశే. ఈ విషయంలో అందరికీ క్లారిటీ ఉంది. అందుకే ఇప్పటికే సొంత పార్టీ నేతలు ఆయన డిప్యూటీ సీఎం అని, సీఎం అని ఎలివేషన్ ఇస్తున్నారు. బీజేపీ పెద్దలు కూడా ప్రయారిటీ ఇస్తున్నారు. అయినా లోకేశ్ అవసరం లేని హడావుడి చేయట్లేదు. అలా అని మంత్రులు, వారి అనుచరుల తీరుతో ప్రభుత్వానికి బ్యాడ్ నేమ్ వచ్చేలా బిహేవ్ చేస్తే లైట్ తీసుకోవడం లేదు. ఇటు ప్రభుత్వంలో..అటు పార్టీ పరంగా తన అవసరం ఉన్న దగ్గర అన్నీ తానై మాట్లాడుతున్నారు. నిధుల కోసం కేంద్ర పెద్దలను కలిసి విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నారు.మంగళగిరి ఎమ్మెల్యే. ప్రభుత్వంలో కీలక శాఖకు మంత్రి. అక్కడి వరకే పరిమితం కావడం లేదు మినిస్టర్ నారా లోకేశ్. అలా అని మిగతా మంత్రుల శాఖల్లో వేలు పెట్టడం లేదు. డామినేషన్ చూపించట్లేదు. హడావుడి, హంగామా అసలే లేదు. ఆ మధ్య ఢిల్లీ వెళ్లి వరుస పెట్టి కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిధులు, పెట్టుబడుల కోసం ఏపీ ప్రభుత్వం తరపున ప్రయత్నాలు చేస్తున్నారు లోకేశ్. బీజేపీ పెద్దలు, కేంద్ర మంత్రులు కూడా చంద్రబాబు వారసుడిగా, ఏపీ మంత్రిగా లోకేశ్ మంచి ప్రయారిటీ ఇస్తుండటం ఆసక్తికరంగా మారింది.ప్రధాని మోదీ విశాఖ పర్యటనలోనూ లోకేశ్‌తో సెపరేటుగా మాట్లాడారు. ఢిల్లీకి వచ్చి తనను కలవాలంటూ అపాయింట్‌మెంట్ కూడా ఇచ్చారు. తాజా ప్రెస్‌మీట్‌తో మరోసారి లోకేశ్ తన మార్క్ చూపించారు. ఏపీ ప్రభుత్వం తరపున కీలక అంశాలపై చంద్రబాబు తప్ప ఎవరు మాట్లాడినా..ప్రభుత్వం స్టాండ్ ఏంటో అంత క్లారిటీ ఉండకపోవచ్చు. బట్ లోకేశ్ కామెంట్స్‌తో కాళేశ్వరం టు బనకచర్లతో..వైసీపీకి సంబంధించిన అంశాలపై కూడా క్లారిటీ ఇచ్చేశారు. దీంతో చంద్రబాబు తర్వాత లోకేశ్..ఇక పార్టీలో ప్రభుత్వంలో అంతా చిన్నబాబే అంటూ మరోసారి ప్రచారం

# షర్మిళకు చెక్

# ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్స్

**విజయవాడ :** ఏపీ పై కాంగ్రెస్ హై కమాండ్ దృష్టి పెట్టిందా? రాష్ట్రంలో పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నం జరుగుతోందా? షర్మిలను ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బ తీయాలని భావిస్తున్నారా? వైసీపీని బలహీనపరిచి ఆ స్థానంలోకి రావాలని కాంగ్రెస్ చూస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఇకనుంచి సీనియర్ల సేవలను వినియోగించుకుని పార్టీని బలోపేతం చేయాలని వైసిపి హై కమాండ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పార్టీకి ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లు రావడంతో పాటు ఓ పాతికమంది సీనియర్లతో జంబో కమిటీని ఏర్పాటు చేశారు. షర్మిల సేవలను విస్తృతంగా వాడుకోవడం ద్వారా.. ఆమెను ఈ నాలుగేళ్ల పాటు ప్రజల్లో ఉంచడం ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలన్న ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉంది. తద్వారా ఏపీలో కాంగ్రెస్ బలం పెంచాలని భావిస్తోంది.ఎన్నికలకు ముందు పిసిసి చీఫ్ గా బాధ్యతలు స్వీకరించారు షర్మిల. ఆమె సీనియర్లను కలుపుకొని వెళ్లడం లేదన్న విమర్శ ఉంది. అదే సమయంలో సీనియర్లు సైతం ఆమెకు సహకారం అందించడం లేదన్న ఆరోపణ కూడా ఉంది. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఏపీ విషయంలో ఒక నిర్ణయానికి వచ్చింది. పిసిసి చీఫ్ గా షర్మిలను కొనసాగిస్తూనే.. వర్కింగ్ ప్రెసిడెంట్గా కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీలను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఓ 25 మందితో కూడిన పొలిటికల్ అడ్వైజరీ కమిటీని కూడా నియమించింది కాంగ్రెస్. వారిని కలుపుకొని ముందుకెళ్లాలని పిసిసి చీఫ్ నకు ఆదేశించింది హై కమాండ్.కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీలో ఓ 25 మందికి చోటు దక్కింది. ఈ కమిటీకి చైర్మన్గా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మాణికం ఠాగూర్ ఉంటారు.



పిసిసి అధ్యక్షురాలు షర్మిల, పిసిసి మాజీ చీఫ్ రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, కేంద్ర మాజీ మంత్రులు పల్లంరాజు, చింతా మోహన్, జెడి శీలం, కిల్లి కృపారాణి వంటి వారికి చోటు కల్పించారు. వీరితో పాటు కేవీపీ రామచంద్రరావు, జిబి హర్ష కుమార్, తులసి రెడ్డి వంటి సీనియర్లు కూడా ఈ కమిటీలో ఉంటారు. షర్మిలను ముందు పెట్టి పార్టీని నడిపించే బాధ్యత వీరికి అప్పగించనున్నారు. ఇకనుంచి కాంగ్రెస్ పార్టీలో విధానపరమైన నిర్ణయాలు ఈ కమిటీ తీసుకొనుంది.షర్మిల నాయకత్వ బాధ్యతలు మారుస్తారని అంతా ప్రచారం నడిచింది. అయితే అందులో ఎంత మాత్రం నిజం లేదని తేలిపోయింది. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. అయితే ఆ పార్టీ నుంచి చాలా మంది నేతలు బయటకు వెళ్లిపోయారు. అవకాశం లేని చాలా మంది నేతలు అదే పార్టీలో కొనసాగుతున్నారు. వారంతా సైలెంట్ గా ఉన్నారు. అందుకే షర్మిల కు సహకారం అందించి పార్టీని బలోపేతం చేస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు.. ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ వైపు చూస్తారన్నది ఒక అంచనా. అందుకే ఉత్తరాంధ్రకు చెందిన ఓ మాజీ మంత్రి, రాయలసీమ ప్రాంతానికి చెందిన ఓ బలమైన వ్యక్తిని పార్టీలోకి రప్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. అయితే రాష్ట్రవ్యాప్తంగా వైసీపీలో ఉన్న బలమైన నేతలు కొంతమందిని కాంగ్రెస్‌లోకి రప్పించగలిగితే మాత్రం.. ఆ పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం. కానీ ఆ ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# డ్రోన్స్ సాయంతో ట్రాఫిక్ కంట్రోల్

**విజయవాడ :** విజయవాడ ట్రాఫిక్ పోలీస్ శాఖ టెక్నాలజీని వినియోగించడంలో మరో దశలోకి ప్రవేశించింది. ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా నగర ట్రాఫిక్ విభాగానికి ఆధునిక పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన 14 డ్రోన్లు, 350 బ్యాటన్ లైట్లు, 720 పోలీస్ క్యాప్స్ అధికారికంగా అందజేశారు. తర్వాత 40 కొత్త ట్రాఫిక్ పాట్రోల్ వాహనాలకు పచ్చజెండా ఊపి సేవలోకి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డీజీపీ గుప్తా మాట్లాడుతూ, విజయవాడ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ, హెల్మెట్ డ్రైవ్స్, శాంతి భద్రతల పరిరక్షణలో అత్యుత్తమంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ట్రాఫిక్ సిబ్బంది ఎండ, వర్షం, కాలుష్యానికి లోనై సమర్పణతో పనిచేస్తున్న తత్వాన్ని గుర్తించి, వారి సేవలను ప్రశంసించాల్సిందే అన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత.. విజయవాడ పోలీసులు ఆధునిక సాంకేతికతను సమర్ధవంతంగా వినియోగిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, నేర నిరోధంలో, ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత పెరిగిందన్నారు. ఆయన డ్రోన్ల పనితీరును స్వయంగా తనిఖీ చేశారు. విజయవాడ నగరం ఇప్పటికే “ఆస్ట్రామ్” అనే ఎఆర్ ఆధారిత వ్యవస్థను విజయవంతంగా ప్రయోగించిందని, విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దాన్ని వినియోగించారని వివరించారు. ఈ విజయవంతమైన మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు డీజీపీ స్పష్టం చేశారు. విజయవాడ తరహా ఇతర నగరాల్లోనూ త్వరలో.. ప్రతి పోలీస్ స్టేషన్‌లో



కనీసం ఒక డ్రోన్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, అత్యవసర పరిస్థితుల్లో వీటిని నిఘా, రక్షణకోసం వినియోగిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు తెలిపారు. సీసీటీవీలు, డ్రోన్లు, ఇతర ఆధునిక పరికరాలను విరాళంగా అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. టెక్నాలజీ ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలు, నేరగాళ్లను వేగంగా గుర్తించగలు గుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖకు సంబంధించిన దృక్పథం మారిందని, ప్రజల భద్రతకు టెక్నాలజీ సహకారంతో మరింత సమర్ధవంతంగా స్పందించగలుగుతున్నామని అధికారులు పేర్కొన్నారు. విజయవాడ తరహా మోడల్‌ను రాష్ట్రంలోని ఇతర నగరాల్లోనూ త్వరలో అమలు చేయనున్నట్టు తెలుస్తోంది.

## వైసీపీకి, వైఎస్సార్‌కు సంబంధం లేదు..

-మొదటిపేజీ తరువాయి

జీవితాన్ని ప్రజల కోసమే త్యాగం చేసిన ప్రజా నాయకుడని కీర్తించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఆయనది చెరగని ముద్ర అని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఈ దేశానికి దిశా నిర్దేశం వైఎస్సార్ అని పేర్కొన్నారు. ప్రజాక్షేమమే పరమావధిగా చివరి దాకా పరితపించిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని చెప్పుకొచ్చారు. ఇంతటి ప్రజాభిమానం కలిగిన గొప్పనాయకుడిని నీచ రాజకీయాలు చేసే వారితో కలిపి ఆపాదిస్తారా.. అని షర్మిలా మండిపడ్డారు.ఆయన విగ్రహాల మీద కక్ష రాజకీయాలు చేస్తారా అని ప్రశ్నించారు. నందిగామ గాంధీ సెంటర్‌లో మహానేత వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మహానేత వైఎస్సార్ మరణం తర్వాత నాటి ప్రభుత్వం అక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని షర్మిలా గుర్తు చేశారు. వైఎస్సార్ విగ్రహం చుట్టూ వైసీపీ అక్రమంగా వేసుకున్న సెట్టింగులు తొలగించుకోమని సూచించారు. కానీ ఇదే సాకుగా చూపి వైఎస్సార్ విగ్రహాల మీద చేయివేస్తే.. చూస్తూ ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు. వైసీపీకి వైఎస్సార్ విగ్రహాలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. తొలగించిన చోట వెంటనే వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని.. కూటమి ప్రభుత్వాన్ని షర్మిలా డిమాండ్ చేశారు.

## మాజీ సైనికుడి భూ వివాదంపై విచారణ జరిపించండి

-మొదటిపేజీ తరువాయి

స్వాధీనం వంటి వివాదాస్పద ఘటనల పట్ల తీవ్ర ఆందోళన చెందిన విషయాన్ని లేఖలో రాశాను. మీడియా ద్వారా ఈ వ్యవహారాలు ప్రస్తుతం మీ దృష్టికీ వచ్చాయి. వాటిలో కొన్ని ముఖ్యమైన ఆధారాలనూ ఈ లేఖకు జత చేశాను. ఆయా భూములు స్వాధీనపరచడం,



రిజిస్ట్రేషన్ ప్రక్రియలు, సీనియర్ అధికారులు, రాజకీయ నేతల ప్రమేయం వంటి అంశాల్లో తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. రెవెన్యూ శాఖలో ముఖ్య కార్యదర్శి స్థాయిలోనూ ఇందులో ప్రమేయం ఉందన్న ఆరోపణలు వెలువడుతున్నాయి. టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కూడా ఈ విషయంపై న్యాయ విచారణ అవసరమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై తక్షణ చర్యలు తీసుకుని, నిష్పక్షపాతమైన విచారణ ద్వారా వాస్తవాలను వెలికి తీయాలి. ప్రజల్లో పరిపాలనపై విశ్వాసం పునరుద్ధరించడానికి కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. భూ కబ్జాదారులు, తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి’ అని ఆ లేఖలో బొత్స కోరారు.

## ఆ ఐదుగురిపైనే భారమంతా

-మొదటిపేజీ తరువాయి

ఆ జిల్లాల్లో పార్టీ బాధ్యతలను అధ్యక్షుడితో కలిసి పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఇప్పటికే రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా తూర్పుగోదావరి జిల్లాకు చెందిన జక్కంపూడి రాజా కొనసాగుతున్నారు. ఈయన మాజీ ఎమ్మెల్యే కూడా.
అన్నం రెడ్డి అదీప్ రాజుకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి బాధ్యతలు అప్పగించారు.
కారుమూరి సునీల్ కుమార్ కు కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల బాధ్యతలు అప్పగించారు. పేర్ని కిట్టుకు కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల బాధ్యతలు ఇచ్చారు. భూమన అభినయ రెడ్డికి ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల బాధ్యతలు ఇచ్చారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి వైయస్సార్ కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల బాధ్యతలను కేటాయించారు

# వైజాగ్‌లో పేకాట క్వీన్స్

**విశాఖపట్టణం :** కాలం మారిపోయింది. ఎన్నో రకాల రుగ్మతలు సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయి. ముఖ్యంగా మానవ తప్పిదాలు పెరుగుతున్నాయి. జూదమాటలతో పాటు వ్యసనాల బారిన ఎక్కువ మంది పడుతున్నారు. అయితే ఇప్పుడు మహిళలు కూడా వ్యసనాల బారిన పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. విశాఖపట్నంలోజూదం ఆడుతూ ఆరుగురు మహిళలు పోలీసులకు పట్టుబడటం విశేషం. ఇప్పటివరకు పురుషులే జూద మాటలు ఆడడం చూస్తుంటాం. కానీ ఇప్పుడు మహిళలు సైతం అనుసరించడం ఆందోళన కలిగిస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఓ భర్త, ఇంట్లో భార్య రోజూ బయటకు వెళ్లి రావడాన్ని గమనిస్తూ, పేకాట ఆడుతోందని అనుమానంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మొదట్లో స్థానిక పోలీసు స్టేషన్లో అతని ఫిర్యాదును పట్టించుకోకపోయినా, పైఅధికారి స్థాయిలో చెప్పడంతో వ్యవహారం ఊహించని మలుపు తిరిగింది. చివరకు పోలీసుల దాడిలో అసలు గుట్టు వెలుగులోకి వచ్చింది. పట్టుబడిన వారు ఎవరూ ఊహించని విధంగా మహిళలు కావటం, అంతా ఒకే ప్రాంతంలో కూర్చుని పేకాట ఆడుతుండటం స్థానికులను ఆశ్చర్యకితులను చేసింది. గుట్టు చప్పుడు కాకుండా? గుట్టు రట్టు విశాఖలోని ఒక నివాస భవనం పేకాట ‘అడ్డా’గా మారింది. నిత్యం పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలు లలిత నగర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో రొటీన్‌గా జూదంలో మునిగిపోయారు. అయితే మామూలుగా ఎవరికీ అనుమానం రాకుండా వ్యవహరిస్తూ వస్తుండగా, భర్త తన భార్యపై పెట్టిన అనుమానం పోలీసులకు ఫిర్యాదుగా మారింది. టాస్క్ ఫోర్స్ రంగంలోకి.. ఆరుగురు మహిళలు అదుపులోకి భర్త ఫిర్యాదు తర్వాత నగరంలోని టాస్క్ ఫోర్స్ పోలీసులు సీక్రెట్‌గా సమాచారం సేకరించి, లలిత నగర్‌లో ఆ ఇంటిపై దాడి చేశారు. సరిగ్గా అందరూ ఆటలో ఉండగా.. పోలీసులు అక్కడికి చేరుకొని ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.22,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు, దర్యాప్తు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటివరకు ఆ మహిళల వివరాలు సేకరించి, స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. అంతే కాకుండా, ఈ గృహం ఎవరిది? ఇలాంటివే ఇంకెన్ని ఉన్నాయన్న కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. పట్టుబడిన మహిళలు సంతానంతో ఉన్న గృహిణులు కావటం, ఆర్థిక అవసరాలు లేదా మోజు కారణంగా ఇలా జరిగిందా అన్నదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇంటి తలుపులు మూసుకుని.. పేకాటలో మునిగిన రాణులు ఈ ఘటన వెలుగులోకి రావడంతో ఆ ప్రాంత ప్రజలలో ఆందోళన నెలకొంది. ఇక్కడ ఇలాంటి పనులు జరుగుతున్నాయనేది ఊహించలేదు.. గృహిణులు ఇలాంటివి చేస్తే పిల్లలకు ఏం బుద్ధి వస్తుంది? అంటూ కొంతమంది స్థానికులు మాట్లాడారు. ఇక పట్టుబడిన మహిళల కుటుంబ సభ్యులు మాత్రం మౌనమే వహిస్తున్నారు. ఆడవాళ్లు ఇలాంటివి చేస్తే కుటుంబం నాశనం అవుతుందని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు. విశాఖపట్నం లలితా నగర్ ప్రాంతంలో ఓ ఇంట్లో మహిళలు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే నాలుగో పట్టణం పోలీసులు రంగంలోకి దిగారు. టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర నుంచి 22వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానికంగా ఈ ఘటన కలకలం రేపింది. అయితే ఈ మహిళలు తరచూ వారి ఇళ్లలో పేకాట ఆడుతున్నట్లు తెలుస్తోంది. ఓ అజ్ఞాత వ్యక్తి పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు రంగంలోకి దిగి అరెస్టు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.అయితే ఈ ఆరుగురు మహిళల్లో ఓ మహిళ భర్త గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఎటువంటి చర్యలు లేకపోవడంతో నేరుగా పోలీసు ఉన్నతాధికారికి ఫిర్యాదు చేయగా.. వారు యాక్షన్ లోకి దిగినట్లు సమాచారం. లలితా నగర్ ప్రాంతంలో ఒక భవనంలో మినీ పేకాట క్లబ్ నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అక్కడ నిత్యం మహిళలు కనిపిస్తుంటారు. గతంలో ఓసారి మహిళలు పేకాడుతూ పట్టుపడగా పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి విడిచి పెట్టారట. ఇప్పుడు నేరుగా కుటుంబ సభ్యుడే ఫిర్యాదు చేయడంతో.. నేరుగా పోలీసులు రంగంలోకి దిగారు. మహిళలను అరెస్టు చేశారు. అయితే పేకాట ఆడుతూ మహిళలు పట్టుబడడం విశాఖలో మాత్రం సంచలనంగా మారింది.

## సంపాదకీయం

# పుస్తక పఠనమే మధో వికాస సాధనం

పుస్తకం విజ్ఞాన భాండాగారం. పుస్తకం హస్తభూషనమే కాదు మస్తిష్క వికాస సాధనం. సరస్వతి కొలువైన దేవాలయం గ్రంధాలయమే. విజ్ఞాన సమపార్జనకు మూల సూత్రం పుస్తక పఠనం. జ్ఞాన వితరణ మాధ్యమం పుస్తకమే. పుస్తకాన్ని నమ్మిన వాడు మహాజ్ఞాని అవుతాడు. పుస్తకాన్ని, గ్రంధాలయాన్ని వ్యతిరేకించిన వాడు అపర అజ్ఞాని. ఒక పుస్తకం వేల మెదళ్లను వెలిగించే జ్ఞానదీపం. పుస్తకాలు కొలువుదీరి సరస్వతీ నిలయాలు గ్రంధాలయం మాత్రమే. గ్రంధాలయ దర్శనంతో మనో విస్తృతి విస్తరిస్తుంది. పుస్తక పఠన ప్రాధాన్యాన్ని గుర్తించిన ప్రతి ఏట 09 ఆగష్టు నుంచి ప్రపంచవ్యాప్తంగా "జాతీయ పుస్తక ప్రియుల దినోత్సవం (నేషనల్ బుక్ లవర్స్ డే)"ను నిర్వహించుట ఆనవాయితీగా మారింది. జాతీయ పుస్తక ప్రియుల దినోత్సవం–2025 ఇతివృత్తంగా "మీ మార్గంలో చదవండి (రీడ్ యువర్ వే)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. డిజిటల్ అంతర్జాల వలలో విశ్వమే కుగ్రామం అయ్యింది. అరచేతిలో స్మార్ట్ వైకుంఠం తిష్ట వేసింది. గూగులమ్మ ఒడిలో పుస్తకాలు దాక్కుంటున్నాయి. బుక్ కల్చర్ మాయమై లుక్ కల్చర్ ప్రత్యక్షం అవుతున్నది. గ్రంధాలయాలు అనాధలు అయిపోతున్నాయి. పుస్తకాలు నిరాదరణతో చిన్నబోతున్నాయి. చందమామ కథలు, బాలమిత్ర చతురతలు అంతరించాయి. బామ్మ ఒడికి దూరమై గూగులమ్మ పంచన చేరుతున్నారు యువత. పిల్లలతో పాటు పెద్దలు సహితం పుస్తకపఠనాన్ని త్యాగం చేసి చరవాణి/ల్యాప్‌టాప్/ట్యాబ్‌లతో స్నేహం చేస్తున్న విచిత్ర ఏఐ యుగం నడుస్తున్నది. విశ్వ మానవాళిని పుస్చక పఠనం వైపు ఆకర్షించడానికి, గ్రంధాలయాల ప్రాధాన్యాలను ఏకరువు పెట్టడానికి జాతీయ పుస్తక ప్రియుల దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం సముచితంగా ఉన్నది. ఈ దినోత్సవంలో భాగంగా పుస్తక ప్రియులను సన్మానించడం, పుస్తక పఠన ప్రయోజనాలు, రచయితలను గుర్తించడం, పుస్తక పఠనాన్ని నమ్మి ఉన్నత స్థితులకు ఎదిగిన మేధావులను సన్మానించుకోవడం, పుస్తక పఠనమే ప్రధాన అంశంగా విద్యాలయాల్లో పోటీలను నిర్వహించడం, పుస్తకాల విక్రయశాలల సందర్శన, పుస్తక ప్రదర్శనల నిర్వహణ, పుస్తకాలు కొని వ్యక్తిగత లైబ్రరీలను నెలకొల్పడం, పిల్లలచేత నీతి కథల పుస్తకాలను చదివించడం, పఠనాసక్తి కలిగిన యువతకు ప్రోత్సాహకాలు బహిష్కరించడం లాంటి పలు కార్యక్రమాలను ఈ దినోత్సవ వేదికగా నిర్వహించవచ్చు. ఒకసారి పుస్తక పఠన సాగర ఈతను ప్రారంభిస్తే, విషయ పరిజ్ఞాన తీరాలకు చేరుతూ విజేతలుగా నిలవడానికి ప్రయత్నించాలి. పాఠ్యాంశాలతో పాటు జనరల్ నాలెడ్జ్ పెంచగల ఇతర పుస్తకాలు, మ్యాగజీన్సు, పత్రికలు నిత్యం చదవడం అలవాటు చేసుకోవాలి. పుస్తకాన్ని చదివిన వారిని జ్ఞాన సరస్వతి దీవిస్తూ, ఉజ్వల భవిష్యత్తు, సమాజ గుర్తింపులను అందజేస్తుంది. పుస్క పఠన అభిరుచితో ఓపిక, జ్ఞాన సంపన్నత, ఏకాగ్రత, విద్యావంతులుగా ఎదగడం, మేధో వికాసం ఫలించడం సహజంగానే జరుగుతుంది. పుస్తక పఠనం మెదడుకు వ్యాయామంగా పని చేసి చురుకుగా మార్చుతుంది. పుస్తక ఫలవంతమైన ఓ ఉత్సవంగా వర్ధిల్లుతుంది. పఠనం భారం కాదు, పరమానంద భరితం. పుస్తకాలను ప్రేమించిన వారిని ప్రపంచం అక్కున చేర్చుకుంటుంది. పుసేతక పఠనాన్ని బాల్యం నుంచే అలవాటు చేయాలని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలి. కత్తిని పదును చేయడానికి ఆకురాయి కావాలి. మెదడు చురుకుదనం పెంచడానికి పుస్తక పఠనం తోడవ్వాలి. పుస్తక పఠనంతో విషయ పరిజ్ఞానం, పారిభాషిక పదకోశం, ఆత్మవిశ్వాసం, లోకజ్ఞానం, శాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్య వికాసనం, జనరల్ నాలెడ్జ్, ఆకర్షనీయ వేతనం, సమాజంలో ఉన్నత స్థానం, కుటుంబ సంక్షేమం, వ్యక్తిత్వ అభివృద్ధి, పేరు ప్రఖ్యాతులు అప్రయత్నంగా, సులభంగా పెరుగుతాయి.నేటి ఆధునిక యువత గ్రంధాలయ దర్శనం చేస్తూ పుస్తకాల పఠన ప్రపంచంలో మునిగి, జ్ఞాన సాగరం ఈది, ఎవరెస్టు శిఖరమంత ఎదిగి, రేపటి విజ్ఞాన వివేకవంతుల సమాజ స్థాపనకు బాటలు వేసి భవిష్యత్తుకు బాధ్యత కలిగిన విజ్ఞానవంతులను దేశానికి అందజేద్దాం, పుస్తకాన్ని నిత్య నేస్తంగా అక్కున చేర్చుకుందాం.

# దేశాన్ని ఊపేసిన నినాదం




భారత దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రధాన ఘట్టం, అనాడు దేశాన్ని ఊపేసిన నినాద మైన ఇండియా' (భారత్ ను వీడిపోండి' అనే నినాదాన్ని సూచించింది నాటి ముంబై మేయర్ మెహరల్లీ. సోషలిస్టు నాయకుడైన ఆయన దేశ స్వాతంత్ర్యోద్యమంలో ఎనిమిది సార్లు జైలుకెళ్లారు. ఉద్యమం నాటికి ముంబై మేయర్‌గా పనిచేస్తున్న 39 ఏళ్ల యూసుఫ్ మెహరల్లీ. మేయర్ పదవికి ఎన్నికైన తొలి సోషలిస్ట్ మెహరల్లీ. ఆయన స్వాతంత్ర్యోద్యమానికి ఊపునిచ్చిన 'క్విట్ ఇండియా' అనే పదం ఎలా పుట్టుకొచ్చిందో కే. గోపాలస్వామి రాసిన 'గాంధీ అండ్ బాంబే' పుస్తకంలో వివరించారు. దేశ స్వాతంత్ర్యోద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు వ్యూహ రచన చేస్తున్న మహాత్మాగాంధీ తన సహచరులతో ముంబైలో సమావేశమైనప్పుడు స్వాతంత్ర్య పోరాటానికి పనికి వచ్చే మంచి నినాదాలను సూచించాల్సిందిగా వారిని కోరారు. అందుకు 'గెటవుట్' అని ఎవరో సూచించారు. అదంత మర్యాదగ లేదని గాంధీ తిరస్కరించారు. 'రిట్రీట్ ఆర్ విత్ డ్రా' అన్న పదాన్ని రాజగోపాలచారి సూచించారు. అక్కడే ఉన్న యూసుఫ్ మెహరల్లీ 'క్విట్ ఇండియా' పదాన్ని సూచించారు. బాగుందని గాంధీజీ మెచ్చుకున్న వెంటనే ఆ పదాన్ని ఆమోదించారు. 1942 ఆగస్టు 8న ముంబయిలోని గొవాలియా బ్యాంక్ మైదానంలో జరిగిన సభలో ఆయన ఈ నినాదాన్ని ఇచ్చారు. 'క్విట్ ఇండియా' నినాదం భారత స్వాతంత్ర్య సమరాన్ని కొత్తపుంతలు తొక్కించింది. గాంధీజీ పిలుపు మేరకు ఆగస్టు 9 నుంచి 'క్విట్ ఇండియా' ఉద్యమం దేశవ్యాప్తంగా ఆరంభమైంది.గాంధీజీ దక్షిణాఫ్రికా నుండి భారత్ వచ్చాక దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య ఉద్యమం పలు రూపాల్లో విస్తరించింది. స్వపరిపాలన హోదా ఇవ్వకుంటే సత్యాగ్రహం ఉధృతం చేస్తామన్న తీర్మానాలు, రాజకీయ అసంతృప్తి, లాహోర్లో జరిగిన చారిత్రాత్మక సమావేశంలో సంపూర్ణ స్వతంత్ర సాధన పిలుపునకు క్రమానుగత హేతువులయ్యాయి. 1930 జనవరి 26న దేశం మొత్తం 'సంపూర్ణ స్వాతంత్ర్య దినంగా పాటించాలని నిర్ణయం జరిగింది. అనంతర పరిణామాలతో దశాబ్దకాలం పాటు కొనసాగిన వివిధ ఆందోళనలు సత్యాగ్రహాలు, నిరసనలు, బాంబు దాడులు, విధ్వంసం క్రమంలో– 'క్విట్ ఇండియా' (భారత్ ను వీడిపోండి' అనే నినాదాన్ని గాంధీజీ ఇచ్చారు. క్విట్ ఇండియా' నినాదాన్ని సూచించింది. క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రకటించడానికి ఒక నెలకు ముందుగానే 1942 జూలై 14వ తేదీ నుంచి అఖిల భారత కాంగ్రెస్ సమావేశం పూర్తి స్వాతంత్ర్యం లభించాలని తీర్మానం చేసింది. 1942 ఆగస్టు ఎనిమిదో తేదీ ముంబైలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని చేపట్టాలని తీర్మానించింది. 1942 ఆగస్టు 8 న, బొంబాయిలో గోవాలియా ట్యాంక్ మైదానంలో చేసిన క్విట్ ఇండియా ప్రసంగంలో గాంధీ "డూ ఆర్ డై" కి పిలుపునిచ్చాడు. గాంధీ ప్రసంగించిన గంటల్లోనే భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం మొత్తాన్నీ విచారణనేది లేకుండా జైల్లో వేసింది. వీళ్ళలో చాలా మంది జైలులోనే, ప్రజలతో సంబంధం లేకుండా గడిపారు. ఆల్ ఇండియా ముస్లిం లీగ్, రాచరిక సంస్థానాలు, ఇండియన్ ఇంపీరియల్ పోలీస్, బ్రిటిషు ఇండియన్ ఆర్మీ, హిందూ మహాసభ, ఇండియన్ సివిల్ సర్వీస్, వైస్రాయ్ కౌన్సిల్ (ఇందులో ఎక్కువ మంది భారతీయులు ఉన్నారు) లు బ్రిటిషు వారికి మద్దతుగా నిలిచాయి. ఉద్యమంలో పాల్గొన్న గాంధి, పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ వంటి పలువురు నాయకులను బ్రిటిష్ పోలీసులు అరెస్ట్ చేసి అహమ్మద్ నగర్‌లోని పోర్ట్ కారాగారంలో బంధించారు. ఆగస్టు తొమ్మిదో తేదీ ఉదయం ముంబై బహిరంగ సమావేశానికి మూడు లక్షల మంది ప్రజలు హాజరయ్యారు. అయితే ఈ ఉద్యమాన్ని ముందుండి నడిపించే నేతలు లేకపోవడంతో, యువ వీరవనిత అరుణా ఆసఫ్ అలీ ఈ కాంగ్రెస్ బహిరంగ సభకు నాయకత్వం వహించి, జెండా ఆవిష్కరణ గావించారు. 1942 ఆగస్టు 9 నుండి 1942 సెప్టెంబరు 21 వరకు, క్విట్ ఇండియా ఉద్యమంలో స్థానిక నిర్ణయాల మేరకు 550 పోస్టాఫీసులు, 250 రైల్వే స్టేషన్లపై దాడి చేసారు. అనేక రైలు మార్గాలను దెబ్బతీసారు. 70 పోలీస్ స్టేషన్లను ధ్వంసం చేసారు. 85 ఇతర ప్రభుత్వ భవనాలను తగలబెట్టడమో, ధ్వంసం చెయ్యడమో చేసారు. టెలిగ్రాఫ్ వైర్లు కత్తిరించిన సందర్భాలు సుమారు 2,500 ఉన్నాయి. బీహార్‌లో అత్యధిక స్థాయిలో హింస జరిగింది. శాంతి భద్రతలను పునరుద్ధరించడానికి భారత ప్రభుత్వం 57 బెటాలియన్ బ్రిటిషు దళాలను మోహరించింది. ఇలాంటి సంఘటనలకు ఆందోళన చెందిన బ్రిటిషు వారు వెంటనే స్పందించి గాంధీని, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (జాతీయ నాయకత్వం) సభ్యులందరినీ జైలులో పెట్టగా, ఆ తరువాత కాంగ్రెస్ పార్టీని బ్రిటిషు ప్రభుత్వం నిషేధించింది. గాంధీ అహింసాయుత సిద్ధాంతాలకు వ్యతిరేకంగా 1943 వ సంవత్సరానికి క్విట్–ఇండియా ఉద్యమం నీరసించింది. అయితే క్విట్ ఇండియా ఉద్యమం యొక్క స్వర్ణోత్సవానికి గుర్తుగా 1992 లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1 రూపాయి స్మారక నాణెం జారీ చేసింది. ఏదిఏమైనప్పటికీ కోట్లాది ప్రజలు, చరిత్రలో అపూర్వమైన విధంగా, ఒక త్రాటిపై నిలచి, ఏకకంఠంతో స్వాతంత్ర్యమే ఏకైక లక్ష్యమని ప్రకటించడమే స్వాతంత్ర్య సాధనకు ముఖ్యకారణమని విస్మరించరాదు.

# ఆదివాసీ తెగల హక్కులు కాపాడలేమా !



ఆధునిక జనజీవన స్రవంతికి బహు దూరంగా అడవుల్లో నివాసం ఉంటున్న ప్రజలను ఆదివాసులు లేదా స్వదేశీ తెగలు అని పిలుస్తారు. భారత రాజ్యాంగంలోని షెడ్యూల్ ప్రకారం దేశవ్యాప్తంగా 705 ఆదివాసీ తెగలు ఉన్నట్లు అధికారికంగా గుర్తించి వారిని షెడ్యూల్డ్ తెగల లేదా ఎస్టీ వర్గంగా తెలియజేశారు. వీటికి తోడుగా అనేక గుర్తింపు కొరవడిన జాతులను కూడా ఎస్టీ జాబితాలో చేర్చారు. భారతదేశంలో దాదాపు 104 మిలియన్ల స్వదేశీ ప్రజలు లేదా గిరిజన ఆదివాసీలు ఉన్నారని, దేశ జనాభాలో వీరి సంఖ్య 9 శాతం ఉందని అంచనా వేశారు. మన దేశంలో ఈశాన్య రాష్ట్రాలు, రాజస్థాన్ నుంచి పశ్చిమ బెంగాల్ వరకు విస్తరించి అధిక సంఖ్యలో జీవిస్తున్నారు. ఇలాంటి స్వదేశీ తెగలు నేటికీ డిజిటల్ వెలుగులకు దూరంగా దుర్భర బతుకులను గడుతుపున్నారు. వీరికి విద్య, క్రీడలు, ఆరోగ్యం, సంస్కృతులు, హక్కులు, జీవనశైలి, పర్యావరణం, ఆర్థికాభివృద్ధి, సామాజిక చేతన లాంటివి అందించాల్సిన బాధ్యత మన ప్రభుత్వాలదని తెలుసుకోవాలి. ఆదివాసీల భాషలు, మత విశ్వాసాలు, పండుగలు, ఆహార అలవాట్లు, నృత్యాలు, సంగీతం, పితృస్వామ్య రీతులు లాంటి విలక్షణతలే మన దేశ అపురూప ఆస్తులుగా కాపాడుకోవలసిన అవసరం ఏర్పడింది. ప్రపంచ ఆదివాసీల్లో 70 శాతం వరకు ఆసియా, పసిపిక్ ప్రాంతాల్లో, 16.3 శాతం ఆఫ్రికాలో, 11.5 శాతం లాటిన్ అమెరికా/కరేబియన్ ప్రాంతాల్లో, 1.6 శాతం ఉత్తర అమెరికాలో, 0.1 శాతం యూరప్‌లో ఉన్నారని గణాంకాలు తెలుపుతున్నారు. 1994లో ఐరాస ఏకగ్రీవ తీర్మానం ప్రకారం ప్రతి ఏట 09 ఆగష్టు రోజున ఐరాస సభ్య దేశాలు "ప్రపంచ ఆదివాసీ/స్వదేశీ తెగల అంతర్జాతీయ దినం(ఇంటర్నేషనల్ డే ఆఫ్ ది వరల్డ్స్ ఇండిజీనస్ పీపుల్)" పాటించడం కొనసాగుతున్నది. ఆదివాసీ దినం – 2025 ఇతివృత్తంగా "స్వదేశీ జాతులు– ఏఐ : హక్కుల రక్షణ, భవిష్యత్తు నిర్మాణం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. ఆదివాసీ జనుల హక్కులను కాపాడడం, వారి ఆర్థికాభివృద్ధికి బాటలు వేయడం, వారి జీవితాల్లో డిజిటల్ వెలుగులు చూడడం లాంటి లక్ష్యాలను సుసాధ్యం చేయడానికి ఈ వేదికలను ఉపయోగిస్తారు. స్వదేశీ లేదా ఆదివాసీ తెగల మానవ హక్కులు, భాష, యాస, ఆచారాలు, కళలు, జీవనశైలి, సంస్కృతులను కాపాడడానికి సంబంధించిన అంశాలను ఈ వేదికగా చర్చిస్తారు. వీటిని దృష్టిలో పెట్టుకొని ఐరాస 1995 – 2004, 2005 – 14 దశాబ్దాలను "అంతర్జాతీయ ఆదివాసీ తెగల దశాబ్దాలు"గా ప్రకటించడం జరిగింది. ఇదే క్రమంలో 2019 ఏడాదిని "అంతర్జాతీయ స్వదేశీ తెగల సంవత్సరం"గా కూడా ప్రకటించిన విషయం మనకు తెలుసు. ప్రపంచవ్యాప్తంగా 90 దేశాల్లో 370 మిలియన్ల ఆదివాసీలు లేదా స్వదేశీ జాతి జనులు ఉన్నట్లు అధ్యయనాలను స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచ ఆదివాసీ ప్రజల్లో దాదాపు 15 శాతం వరకు కడు పేదరికంలో ఉన్నట్లు తెలుస్తున్నది. విశ్వవ్యాప్తంగా 5,000 వరకు ఆదివాసీ తెగలు, 7,000ల వరకు భాషలు ఉన్నప్పటికీ వీరు మాట్లాడే అనేక భాషలు అంతరించే ప్రమాదంలో ఉన్నాయి. కేవలం అమెజాన్ నదీ పరివాహక ప్రాంతంలో 400 వరకు ఆదివాసీ తెగలు ఉన్నట్లు, స్వదేశీ జాతుల అదుపులో దాదాపు 22 శాతం భూమి ఉన్నట్లు, వీరిలో 80 శాతం వరకు జీవ–సాంస్కృతిక వైవిధ్యం ఉన్నట్లు గమనించారు. ధరణిపై తాము జీవిస్తున్నామని అమాయకంగా అభిప్రాయపడే ఆదివాసులు ఒక వైపు ధరణి తమదే అంటూ విర్రవీగే ఆధునిక డిజిటల్ నరుడు మరో వైపు ఉండడం గమనిస్తున్నాం. భారత దేశానికి చెందిన అతి పెద్ద స్వదేశీ ఆదివాసీ తెగగా 12 మిలియన్ల జనాభాతో 'గుండు' తెగను (ఎంపీ, కర్నాటక, ఆంధ్ర, తెలంగాణ, ఒడిసా) పలు రాష్ట్రాల్లో గుర్తించారు. వీరు గుడిసెల్లో అతి సాధారణ జీవితాలను గడుపుతారు. మట్టి పాత్రలు, విలక్షణ జీవనశైలి, పలు భాషలు, సంస్కృతులను కలిగి ఉంటారు. వీరు కేశ్లాపూర్ జాతరను ఘనంగా నిర్వహించుతుంటారు. ఎంపీ, గుజరాత్, మహారాష్ట్ర, త్రిపుర ప్రాంతాల్లో 'భీల్ ఆదివాసీ తెగ"కనిపిస్తుంది. ఇతర రాష్ట్రాల్లో సంథల్ ఆదివాసీ, గ్రేట్ అండమాన్, ఖాసీ, గరో, అంగామీ, ముండా, భూటియా, చెంచులు, కొడవ, టోటో , త్రులాస్, నైషీ, బోడో, వర్లీ, టోడా, కురుంబన్, సోలిగా, సిద్ధిస్ లాంటి అనేక ప్రధాన తెగలు ఉన్నాయి. ఆధునికత వైపుకు అడుగిడుతున్న ప్రపంచ దేశాలు తమ తమ ప్రాంతాల ఆదివాసీ తెగలు, స్వదేశీ జాతులకు గొడుగులు పడుతూ, వారి సమగ్రాభివృద్ధికి బాటలు వేయాలి. ఆదివాసీల అందమైన ఆచార సాంప్రదాయాలను కాపాడుతూ, రేపటి అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని కోరుకుందాం. పేదరికం లేని అటవీ జాతులను నిర్మిద్దాం.

# అధిక సుంకాలతో వృద్ధికి దెబ్బ!



భారత ఉత్పత్తులపై అమెరికా ప్రకటించిన అధిక సుంకాలు మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. యుఎస్ సుంకాలతో భారత ఆర్థిక వ్యవస్థ తన వృద్ధి రేటులో 50 బేసిస్ పాయింట్ల (0.5 శాతం) తగ్గుదలను చవి చూడనుందన్నారు. అయితే.. భారత్ ఈ తగ్గుదలను ఒక సంవత్సరం వరకు మాత్రమే తట్టుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఇది ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం కొనసాగితే ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఫైనాన్సియల్ ఎక్స్‌ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సుబ్బారావు అన్నారు. "భారత ఆర్థిక వ్యవస్థ బలమైన పునాదులపై ఉంది. 50 బేసిస్ పాయింట్ల వృద్ధి తగ్గుదలను ఒక సంవత్సరం పాటు తట్టుకోగలదు. కానీ అది ఎక్కువ కాలం కొనసాగితే ముఖ్యంగా ఎగుమతులు, ద్రవ్యోల్బణం, విదేశీ మారక ద్రవ్యం స్థిరత్వంపై ఒత్తిడి పెరుగుతుంది." అని సుబ్బారావు అన్నారు. ప్రస్తుతం భారత్ 7 శాతం మేర వృద్ధిని నమోదు చేస్తోందని సుబ్బారావు తెలిపారు. ట్రంప్ విధించిన అధిక సుంకాలు, అంతర్జాతీయ వాణిజ్య ఆందోళనలు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు భారత వృద్ధిని ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. యుఎస్ అధిక సుంకాలు ఎగుమతి ఆదాయాన్ని తగ్గించి, ద్రవ్యోల్బణాన్ని పెంచే అవకాశం ఉందన్నారు. అయితే.. ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలు ఈ టారిఫ్‌ల నుంచి మినహాయింపు ఉండటం.. భారత్‌కు కొంత ఊరటనిస్తుందన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్ కొత్త వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవాలని సూచించారు. దేశీయ తయారీని ప్రోత్సహించాలని, ఇతర ఇంధన మార్కెట్లను అన్వేషించాలని సుబ్బారావు సూచించారు. ఆసియా, ఆఫ్రికా, యూరోపియన్ దేశాలతో కొత్త వాణిజ్య ఒప్పందాలపై దృష్టి పెట్టాలన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రజా దర్బార్

బాపట్లలో ప్రజల పిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల ఆగస్టు 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గ ప్రజల సమస్యలు తక్షణ పరిష్కారానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ముందడుగు వేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ నిర్వహించారు.ప్రజా దర్బార్‌లో నియోజకవర్గం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలు, పిర్యాదులు, వినతిపత్రాలను ఎమ్మెల్యేకి అందజేశారు. ప్రజలు ప్రస్తావించిన అంశాల్లో తాగునీటి సమస్యలు, రహదారి మరమ్మతులు, పెన్షన్ మంజూరులు, గృహనిర్మాణ సమస్యలు, విద్యుత్ కనెక్షన్లు, పంటకాలువల మరమ్మతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి వంటి విభిన్న సమస్యలు ఉన్నాయి.ఎమ్మెల్యే ప్రతి వినతిని శ్రద్ధగా విని, సంబంధిత శాఖల అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే ప్రజా ప్రతినిధుల అసలు ధర్మం. ఏ సమస్య అయినా ఆలస్యం కాకుండా పరిష్కారం కోసం నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు.ప్రజా దర్బార్‌లో పాల్గొన్న ప్రజలు ఎమ్మెల్యే స్పందన, వేగవంతమైన చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# యూరియా కొరతతో ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు






. రెండు రోజుల్లో అందరికీ యూరియా అందేలా ఏర్పాటు చేస్తాం ఏవో. రుచిత

**తాళ్లపూడి,ఆగస్టు8 , ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంలో యూరియా కొరత రైతులను నిరాశకు గురిచేస్తోంది. పంట పిలక దశలో ఉందని ఈ దశలో ఉన్నప్పుడే రెండవ మోతాదు యూరియా వేయడం వలన దుబ్బుకి బలాన్ని చేకూరుస్తుం దని తద్వారా పంట దిగుబడి బాగుంటుందనికానీయూరియా కొరత కారణంగా ఇబ్బంది ఎదుర్కొంటున్నామని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అరకొరగా ఇచ్చే బస్తాలు సరిపోవట్లేదని ఇంకా ఆలస్యం చేసి తర్వాత ఇచ్చిన ఉపయోగం ఉండదని దీనిపై అధికారులు స్పందించి రెండవ మోతాదుకు కావలసి నంత సరిపడ యూరియా అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారి రుచిత ను వివరణ త్వరగా తమకు వచ్చిన స్టాక్ ను బట్టి సరఫరా చేయడం జరుగుతుందని అందరికీ అన్నిచోట్ల ఒకే సారి సరఫరా చేయలేక పోయినా రైతులందరికీ యూరి యా మరో రెండు మూడు రోజుల్లో కి అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు

# బోస్టన్ నగరంలో ఘనంగా ముగిసిన సదస్సు







- ప్రతిష్టాత్మక సదస్సులో ఏపీ తరుపున పాల్గొన్న ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఆముదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవి కుమార్ అమెరికా పర్యటన సందర్భంగా బోస్టన్ నగరంలో జరిగిన ప్రతిష్టాత్మక 50వ ఎన్.సి.ఎస్.ఎల్ 3 వ రోజు మీటింగ్ బోస్టన్ స్టేట్ పార్లమెంటరీ హౌస్ వద్ద పలు దేశాలకు చెందిన ప్రజా ప్రతినిధులతో సమావేశమై సదస్సును చివరి రోజు ఘనంగా ముగించారు. ఈ సమావేశం అనంతరం ఎం.ఎల్.సి ప్రెసిడెంట్ రాహుల్ కరాడ్ చేతుల మీదుగా పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఎమ్మెల్యే రవికుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక సదస్సులో పాల్గొనడం చాలా సంతోషం ఇచ్చిందన్నారు. ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నామని మిగిలిన ప్రజాస్వామ్య దేశాల్లో ఆధునిక రాజకీయ విధానాలను అమెరికాలోని పొలిటికల్ సిస్టంను విశ్లేషించే గొప్ప వేదికగా నిలిచిందని తెలియజేశారు. మూడు రోజులు సదస్సు చాలా గొప్పగా జరిగిందని మరిచిపోలేను అనుభూతినిచ్చిందని పేర్కొన్నారు.

# రెడ్డీస్ కాలనీ రామాలయంలో ఘనంగా ప్రారంభమైన ఉత్సవాలు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం,ఘనంగా 220 కళాశాల ఊరేగింపు



**రాయచోటి ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని రెడ్డీస్ కాలనీలో వెలసి ఉన్న శ్రీ రామాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో గత 42 నెలలుగా ప్రతినెల పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవాల నిర్వహణలో భాగంగానే వ్రత దీక్ష ఉద్యాపన,శ్రీ సీతారాముల కళ్యాణం, కుంబాభిషేకం ,పట్టాభిషేక మహోత్సవాలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటిరోజు అత్యంత భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించడంతో పాటు 220 కళాశాలతో వరలక్ష్మీదేవి ప్రతిమతో రెడ్డీస్ కాలనీ పరిధిలోని వీధులలో అత్యంత వైభవంగా ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు,పురుషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కలశాలను నెత్తిన పెట్టుకొని బ్యాండ్ మేళాలు,అర్చకుల వేదమంత్రాల మధ్య ఊరేగింపు చేపట్టగా పలువురు భక్తులు వరలక్ష్మి దేవిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఇంతవరకు జిల్లా చరిత్రలోనే ఏ రామాలయంలో చేయని విధంగా గడచిన 42 నెలలుగా మూడున్నర సంవత్సరాల పాటు ప్రతినెల హెూమాలతో పాటు సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారు.చివరి దశగా ఈనెల 8 వ తేదీన శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడంలో భాగంగా 220 మంది కలశాలతో బ్యాండ్ మేళాలు,భాజా భజంత్రీల మధ్య ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అలాగే 9 వ తేదీన ఉదయం ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు,మూల విగ్రహాలకు అభిషేకాలు, సుందరకాండ, వేద పారాయణం, భరతనాట్యం ఉంటాయన్నారు.అలాగే ఉదయం 10:30 గంటలకు కావలి వెంకటసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు, సూరపు రాజు వెంకటరామరాజు కుటుంబ సభ్యులచే శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవం అత్యంత వైభవంగా చేపట్టనున్నారు. కళ్యాణం అనంతరం ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు. అలాగే 10 వ తేదీన కుంభాభిషేకంతో పాటు శ్రీ సీతారాముల పట్టాభిషేకం మహదానంద భరితంగా జరుగుతుందన్నారు .అంతేగాక చివరి రోజు ఆదివారం సాయంత్రం 42 నెలలుగా సీతారాముల కళ్యాణోత్సవానికి సహకరించిన దాతలతో పాటు కలశాలు బుక్ చేసుకున్న దాతలు అత్యంత గౌరవప్రదంగా సన్మానించడంతో పాటు వారికి మెమెంటో లు,స్వామివారి లడ్డుతో పాటు లక్ష్మీదేవి,ఆంజనేయస్వామి ప్రతిమలు ఇవ్వనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.అలాగే ఆలయ కమిటీ సభ్యులతో పాటు దాతల సహకారంతో అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ సీతారాముల ఉత్సవాలకు పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తజనం హాజరై స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించి పునీతులు కావాలని ఆలయ కమిటీ నిర్వాహకులు కావలి వెంకటసుబ్బారెడ్డి,ఆలయ అర్చకులు ప్రభాకరశర్మ లు కోరారు.

## ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలలో కూటమి ప్రభుత్వం ముమ్మర ప్రచారం, ఇంటింటికీ సంక్షేమ సందేశం



**సిద్ధవటం ఆగస్టు 8 (ప్రజా జ్యోతి న్యూస్ )** ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రచారం ఉత్సాహంగా సాగుతోంది. నారా లోకేష్ పవన్ కళ్యాణ్ గారి మార్గదర్శకత్వంలో, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమ్మూర్తి శ్రీ జగన్ మోహన్ రాజు నెతృత్వంలో, కొత్తపల్లి గ్రామంలో టీడీపీ విస్తృత ప్రచార యాత్ర నిర్వహించారు. సిద్దవటం మండలానికి చెందిన రాజంపేట జనసేన నేత అతి కారి కృష్ణ టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి, కూటమి ప్రభుత్వం గత ఏడాదిలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, రాబోయే అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలు టీడీపీకి తమ మద్దతు తెలుపుతూ హారతులు ఇచ్చి, జేజేలు పలికారు. కూటమి ప్రభుత్వం పాలనపై తాము పూర్తిగా సంతృప్తిగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ ప్రచారంలో టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి, బీసీ సెల్ వెంకటనరసయ్య, రమణయ్య, రామ్ మోహన్, సుబ్బనరసయ్య నాయుడు, రామ చంద్రయ్య, రామ్ మోహం నాయుడు, జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతి అమ్మవారి కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి...

తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..



**ఆగస్ట్ 8 ప్రజాజ్యోతి తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రత మహెూత్సవం శాస్త్రోక్తకంగా జరిగింది. ముందుగా అమ్మవారి ఉత్సవ మూర్తిని ఊరేగింపుగా ఆస్థానమండపానికి తీసుకువచ్చి పళ్ళు, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన పందిరిలో అమ్మవారిని కొలువు తీర్చారు. వజ్రాభరణాలు, పట్టు వస్త్రాలు, సుగంధ పరిమళ పుష్పాలతో శోభయమానంగా అలంకరించారు. అనంతరం వేద పండితులు వరలక్ష్మి వ్రత మహెూత్సవాన్ని ప్రారంభించారు. టిటిడి ఉన్నతాధికారులు ఇతర బోర్డు సభ్యులతో కలిసి తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా వ్రత పూజలో పాల్గొన్నారు. పూజ అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పద్మావతి అమ్మవారి కృపా కటాక్షాలతో సకాలంలో వర్షాలు కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వెల్లడించారు.

## టిడిపి అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించండి

-టిడిపి సీనియర్ నేత కాడే చెంచయ్య నాయుడు



**సిద్దవటం ఆగస్టు 8** ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల సందర్భంగా టిడిపి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని టిడిపి సీనియర్ నేత కాడే చెంచయ్య నాయుడు ప్రజలను కోరారు రాజంపేట టిడిపి పార్లమెంటు ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఒంటిమిట్ట మండల పరిధిలోని కొత్త మాధవరంలో జడ్పిటిసి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డికి మద్దతుగా సిద్ధవటం మండల టిడిపి నేతలు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.టిడిపి ప్రభుత్వం అభివృద్ధి పనులను వివరించారు. సైకిల్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాడే శ్రీనివాసులు నాయుడు,రాజశేఖర్ యాదవ్, మల్లు వెంకటసుబ్బారెడ్డి,వంతాటి పల్లె సుబ్బారెడ్డి ఎస్. రాజంపేట శ్రీనివాసరావు యాదవ్, నాగముని రెడ్డి, సిద్ధవటం మణికంఠ జంగాలపల్లె శీను,ముద్దుకృష్ణా రెడ్డి,టక్కోలి శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

- ప్రతీ ఒక్కరూ హాజరు కావాలి
- ఎంపీపీ కిల్లి ఉషారాణి



**పొందూరు,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో నేడు శనివారం నాడు సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీపీ కిల్లి ఉషారాణి పత్రికా ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉన్నా ఎంపిటిసిలు సర్పంచులు అధికారులు అందరూ హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగిందన్నారు.

## సీఎం సహాయనిధి .చెక్కుల పంపిణీ

రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కమిటీ ఆర్గనైజింగ్ కుప్పాల



**సిద్ధవటం, ఆగస్టు8( ప్రజా జ్యోతి న్యూస్)** సిద్ధవటం, మండలం వడ్డీ వారి పల్లె గ్రామాలకు చెందిన ముగ్గురు వ్యక్తులకు ఏపీ పంచాయతీ చాంబర్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కు ప్పాల వెంకటసుబ్బయ్య చేతుల మీదుగాసీఎం సహాయనిధి చెక్కులను . పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యాలతో బాధపడుతున్న బాధితులకు సీఎం సహాయనిది ఒక వరం లాంటిదని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు చెప్పిన వాగ్దానాల మేరకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల అందజేస్తున్నారని ఆగస్టు 15న ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారని పలుచోట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు

## జిల్లాల పేర్లలో అమర జవాన్లకు ప్రాధాన్యం ఇవ్వాలి

రాష్ట్ర మాజీ సైనిక సంఘం




**బాపట్ల ఆగస్టు 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన, పేర్ల మార్పు కోసం కమిటీని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయాన్ని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం స్వాగతించింది. రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ, జిల్లాల పేర్లు ఖరారు చేసే క్రమంలో దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన అమర జవాన్ల పేర్లను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. యుద్ధాల్లో లేదా శత్రువులతో పోరాటంలో ప్రాణాలు అర్పించిన సైనికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు ప్రజాప్రతినిధులు ఇచ్చే గౌరవ వందనాలు గర్వకారణమని పేర్కొన్నారు అమర సైనికుల పేర్లు జిల్లాలకు పెట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని నొక్కి చెప్పారు.ఈ విషయమై అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, కమిటీ సభ్యులు, చీఫ్ సెక్రటరీలను ఈ ప్రతిపాదనపై ఆమోదం తెలిపేలా కోరినట్లు తెలిపారు. సమావేశంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు అబ్దుల్ రజాక్, తాడివాక రుక్మధర రావు తదితరులు పాల్గొన్నారు.

# వేకువజామున అమ్మవారికి పంచామృత అభిషేకాలు ,ప్రత్యేక పూజలు







**వరలక్ష్మీ నమోస్తుతే**
- ఆలయాల్లో వరలక్ష్మీ శోభ
- వైభవంగా కుంకుమ పూజలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- ఓం శ్రీ మాత్రే నమః అనే నామ స్మరణ తో మారుమ్రోగిన ఆలయాలు

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** వరాల రూపంలో భక్తులకు సౌభాగ్యాన్ని ప్రసాదించే దేవి వరలక్ష్మీ. అటువంటి వరలక్ష్మీ దేవి వ్రతాన్ని మూడవ శుక్రవారం నాడు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించారు. పొందూరు మండల కేంద్రంలో పలు ప్రసిద్ధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

**శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో :**
అగ్రహారం వీధిలో వెలసియున్న ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయం ప్రాంగణంలో ఉన్న సంతోషి మాత ఆలయంలో వరలక్ష్మీ శోభ నెలకొంది. ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి శేఖర్ శర్మ అమ్మవారికి వేకువజామున పంచామృత అభిషేకాలు , ప్రత్యేక పూజలు ,మంగళహారతులు నిర్వహించారు. అమ్మవారిని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి సంతోషి మాతను దర్శించుకుని కుంకుమపూజలో పాల్గొన్నారు.

**కంచి కామాక్షి ఆలయంలో :**
శ్రావణమాసం మూడవ శుక్రవారం కావడంతో కంచికామాక్షి ఆలయం ఆధ్యాత్మికతను సంతరించుకుంది. ఆలయ ప్రధాన అర్చకులు గన్నవరపు నాగేశ్వర శర్మ కంచి కామాక్షి అమ్మవారికి వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు ,అభిషేకాలు చేశారు. మహిళా భక్తులతో ఆలయ అర్చకులు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**శ్రీ మహాలక్ష్మీ ఆలయంలో :**
మహాలక్ష్మీ నమోస్తుతే , ఓం శ్రీ మాత్రే నమః అంటూ మండల కేంద్రంలో పైడితల్లి అమ్మవారి ఆలయ రహదారి మార్గంలో వెలసియున్న మహాలక్ష్మీ ఆలయంలో శ్రావణమాస శోభ నెలకొంది. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి గిరి శర్మ వేద మంత్రోర్చనలతో ఆలయ ప్రాంగణం లో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని వేసుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు గిరి శర్మ మహా భక్తురాలైన చారుమతీ వృత్తాంతాన్ని వివరించారు. అత్తమామలను ,భర్తను ప్రత్యక్ష దైవంగా భావిస్తూ సేవలందించిన చారుమతీ దేవి కి అమ్మవారు సాక్షాత్కరించి స్వప్నంలో వరలక్ష్మీ వ్రతం గురించి వివరించారు.అప్పటి నుండి వరలక్ష్మీ దేవి వ్రతం ఆచరణ లోని వచ్చిందని , ఈ వ్రతాన్ని ఆచరిస్తే సిరి సంపదలు కలుగుతాయని పురోహితులు భక్తులకు వివరించారు.

**కోదండ రామస్వామి ఆలయంలో :**
మార్కెట్ ఆవరణంలో వెలసియున్న శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో మూడవ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు జగన్నాథ ఆచార్యులు శ్రావణ మహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నోట్ల తో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

# డెంగ్యూ నియంత్రణకు కలెక్టర్ పటిష్ట చర్యలు



**బాపట్ల ఆగస్టు 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో సీజనల్ వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో బాపట్ల జిల్లా యంత్రాంగం అలర్ట్ అయ్యింది. ఇప్పటివరకు జిల్లాలో 18 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. శుక్రవారం జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వ్యాధి నియంత్రణ చర్యలను సమీక్షించారు.ప్రతి గ్రామంలో ఫాగ్గింగ్ తప్పనిసరిగా నిర్వహించాలని, వారంలో ఒక రోజు 'డ్రై డే'గా పాటించి నీటి నిల్వలను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఫీవర్ సర్వేలు నిరంతరంగా కొనసాగించాలని, వాటర్ ట్యాంకుల్లో గాంబూషియా చేపలు వదిలి దోమల వృద్ధిని అడ్డుకోవాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు, ఐవి ఫ్లూయిడ్లు, మంచాలు ముందుగానే సిద్ధం చేయాలని, ఆదేశించారు ఆర్.ఎం.పి లు ప్రాథమిక చికిత్సకే పరిమితమవ్వాలని హెచ్చరించారు. సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో దోమల నివారణ చర్యలు చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్య భద్రత వార్డెన్ల బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించాలని సూచించారు. పంచాయతీల్లో పారిశుధ్యంపై మానిటరింగ్ పెంచాలని డీపీఓకు హాట్‌స్పాట్ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని డీఎంహెచ్ఓకు తెలిపారు తాగే నీటి ట్యాంకుల శుభ్రతపై చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్, అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావు, ఆర్డబ్ల్యూఎస్,ఎస్ ఈ. అనంతరాజు, వ్యవసాయాధికారి సుబ్రహ్మణ్యం, డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యకేసు లో ముద్దాయి అరెస్ట్ చేసిన:

సి ఐ ప్రవీణ్ కుమార్




**గుంతకల్లు ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** ఆగస్టు 6 తేదీన రాత్రి 8.30 గంటల సమయములో గుంతకల్లు మండలం లోని నేలగొండ గ్రామము, ఎస్సీ కాలనీ లో హరిజన దాసరి గోవిందు అను అతన్ని సమీప బంధువు మరియు ఇంటి పక్కన ఉన్న దాసరి ఓబయ్య మరియు అతని కొడుకు దాసరి రుశిదాసు కలిసి హరిజన దాసరి గోవిందు ప్రతి రోజు వారితో గొడవ పెట్టుకొని అసభ్యకరంగా అనరాని బూతు మాటలు వారి ఇంట్లో ఆడ వారిని తిడుతున్నాడని తండ్రి కొడుకు కలిసి పథకం పన్ని ఎలాగైనా గోవిందు ని చంపి అడ్డు తొలగించుకోవాలని వారి ఇంట్లో ఉన్న వేట కొడవలి తో నరికి చంపినారు. ఈ కేసులో దర్యాప్తు అధికారి అయిన గుంతకల్లు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రవీణ్ కుమార్ కు ఆగస్టు 8 శుక్రవారం ఉదయం 10.30 గంటల సమయములో ముద్దాయి గురించి రాబడిన కచ్చితమైన సమాచారముతో సీఐ ప్రవీణ్ కుమార్, రూరల్ ఎస్సై రాఘవెంద్రప్ప మరియు సిబ్బంది సహాయముతో గుంతకల్లు పట్టణంలో హనుమాన్ సర్కిల్ వద్దగల పెట్రోల్ బంకు వద్ద ముద్దాయి దాసరి ఓబయ్య, వయస్సు 45 సం,,లు, తండ్రి దాసరి కేశన్న, ఎస్సీ కాలనీ, నేలగొండ గ్రామము అను అతన్ని పట్టుకొని అరెస్ట్ చేయడమైనది. ఈ కేసులో ముద్దాయి కొడుకు దాసరి రుశిదాసు ఇంకా పట్టుబడలేదు, పరారిలో ఉన్నాడు. అతని కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేస్తున్నామని తెలిపారు.

# ఏపీజీబీ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ కే. విజయభాస్కర్ రెడ్డి కర్నూల్ కుబదిలీ



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 08** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం స్థానికంగా గల ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నందు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గా కే విజయభాస్కర్ రెడ్డి గత మూడు సంవత్సరములుగా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతము కర్నూలు నందుగల ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుకు బదిలీ అయ్యారు. బదిలీ సందర్భంగా శుక్రవారం రోజు బ్రాంచి అధికారులు, వివిధ బ్రాంచి అధికారులు మరియు బ్రాంచిసిబ్బంది కలిసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కే.విజయభాస్కర్ రెడ్డికి శాలువా మరియు పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. బ్రాంచ్ అధికారులు మాట్లాడుతూ లావాదేవీలలో గతంలో కంటే మూడు సంవత్సరాల లో ఎంతో పురో భివృద్ధి వైపు విధులు నిర్వహించి ఖాతాదారులతో మరియు సిబ్బందితో అనుకూలంగా స్పందించి వెల్దుర్తి బ్రాంచి పురోభివృద్ధి వైపు కొనసాగినదని తెలిపారు. బ్రాంచ్ సిబ్బంది ఖాతాదారులు, బి. సి లు సానుకూలంగా,సన్నిహితంగా స్పందించినందుకు కె. విజయభాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్నివేశంలో బ్రాంచ్ అధికారులు అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ పి.భాస్కర్ రెడ్డి,అసిస్టెంట్ మేనేజర్ రుషేంద్ర బాబు, అసిస్టెంట్ మేనేజర్ ఏ. లింగన్న మరియు ఆఫీసర్ వై.ప్రశాంత్ వర్ధన్ మరియు పలు గ్రామాల బ్రాంచ్ బీసీలు, హరి,మద్దయ్య, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న మానవతా సంస్థ

నిరుపేదకుటుంబానికి మంగళసూత్రం వితరణ.



**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 9 (ప్రజా జ్యోతి)** మానవత ఆధ్వర్యంలో గురువారం స్థానిక నలంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నూతనంగా ఏర్పడిన మానవతా కమిటీలో ఈ.సి హెల్త్ గా ఎన్నిక కాబడిన కోణంపేటకు చెందిన డాక్టర్ జి.రెడ్డెయ్య నిరుపేద కుటుంబానికి తాళిబొట్టు వితరణ చేశారు వివరాల్లోకెళ్తే కోనంపేట పక్కన పల్లె నుండి పెద్దావిడ మనవరాలి పెళ్లికి సహాయం చేయవలసిందిగా కోరగా సానుకూలంగా స్పందిస్తూ డాక్టర్ రెడ్డయ్య మానవతా సంస్థ ఆధ్వర్యంలో పెళ్లి కుమార్తెకు దంపతులు ఇరువురు కలసి లక్కిరెడ్డిపల్లి మానవత చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం సమక్షంలో వితరణ చేశారు లక్కిరెడ్డిపల్లి చుట్టుపక్కల ప్రాంతాల్లో మానవతా గురించి మరొకసారి మానవత్వాన్ని చాటుకున్న మానవతా సంస్థ చర్చించుకుంటున్నారు

## పేద మహిళలకు చీరలు, జాకెట్లుపంపిణీ.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 8.** వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పాలకొల్లులో వైఎస్ఆర్సీపీ పార్టీ తరపున పేద మహిళలకు చీరలు, జాకెట్లను వైఎస్ఆర్ సీపీ స్టేట్ మహిళా విభాగం ప్రధాన కార్య దర్శి, న్యాయవాది కర్రా జయ సరిత పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు వీరా మల్లిఖార్జున జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ దేవా రాజేష్ వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు మామిడి శెట్టి చిట్టిబాబు శివ కుమార్ రామానుజుల చిన మధు మురళీ నరసింహ రాజు మహిళా నాయకులు పెచెట్టి లక్ష్మి విమల కుసుమ ఝాన్సి హేమలత పసుపులేటి కుమారి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి తోనే సర్వతోముఖాభివృద్ధి

- అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు
- టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** కూటమి తోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు అన్నారు. టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పొందూరు మండలం రాపాక గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకోవడానికి చంద్రబాబు ఎల్లవేళలా ముందంజలో ఉంటారని అన్నారు. కూటమి ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని పేదల కోసం నిరంతరం పరితపించే నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. ఎటువంటి రాజకీయ కక్ష సాధింపులు లేకుండా పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు ప్రతీ ఒక్కరికీ అందించిన ఘనత కూటమి ప్రభుత్వం దేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు నరేష్ , వైకుంఠ రావు రాజు రాజా బాబు సూర్యా రావు , రాము ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



**గుంతకల్లు ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో శ్రావణ శుక్రవారం మరియు వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అమ్మవారికి శివపార్వతులకు, సూర్యనారాయణ నికి, లక్ష్మీనారాయణ లకు విశేషాలంకారం చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. శుక్రవారం అమ్మవారి బంగారు విగ్రహానికి అభిషేకము అర్చన తదుపరి కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత భక్తులందరికీ అక్షయపాత్రలో తీర్థం ఇవ్వడం జరిగింది.ఈ పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.రాత్రి అమ్మవారికి వెండి రథంపై ప్రాకారోత్సవము మహా మంగళహారతి నిర్వహించారు.

## పులివెందుల రూరల్ జడ్పిటిసి ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న:గాది లింగేశ్వర బాబు



**గుంతకల్లు ఆగస్ట్ 8 (ప్రజా జ్యోతి):**పులివెందుల రూరల్ జడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థి తుమ్మల హేమంత్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం రోజున పులివెందుల మండలం ఎర్రబెల్లి పంచాయతీ గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన పార్లమెంట్ సభ్యులు వై.ఎస్ అవినాష్ రెడ్డి మరియు వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి తో పాటు పాల్గున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం యువ నాయకుడు ఎన్. గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు) పాల్గొని వైకాపా అభ్యర్థి తుమ్మల హేమంత్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

# ప్రశాంత పోలింగ్ నిర్వహణకు చర్యలు

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**
**జిల్లా ఎస్పీతో కలిసి పులివెందుల, ఒంటిమిట్ట మండలాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన**





**వైయస్సార్ కడప, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)** ఈ నెల 12న పులివెందుల, ఒంటిమిట్ట మండలాల్లో జరగనున్న జెడ్పిటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు పులివెందుల, ఒంటిమిట్ట మండలాల పరిధిలో సమస్యాత్మకంగా గుర్తించిన పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, ఆర్వో ఓబులమ్మ లతో కలిసి పరిశీలించారు. ముందుగా పులివెందుల మండలంలోని కనంపల్లె(ఎంపిపి స్కూల్), మొట్నూతల (ఎంపిపి స్కూల్) ఇ-కొత్తపల్లె (ఆదర్శ పాఠశాల) నల్లపురెడ్డి పల్లె (జెడ్పి హైస్కూల్), నల్లగొండువారిపల్లె (ఎంపీపీ స్కూల్) పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, ఏఆర్వో వెంకటపతి డిఎస్పీ మురళి, తహశీల్దార్లు, ఎంపిడివోలు సంబంధిత రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఒంటిమిట్ట మండలంలోని కొత్తమాధవరం (జెడ్పి హైస్కూల్) పోలింగ్ కేంద్రాన్ని, ఒంటిమిట్ట గ్రామంలో (జెడ్పి హైస్కూల్), మంటపంపల్లె (ఎంపీపీ స్కూల్) పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్, ఎస్పీలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఏఆర్వో రంగస్వామి, డిఎస్పీ వెంకటేశ్వర్లు, తహశీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరానున్న సాధారణ ఎన్నికల పోలింగ్ ను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు మధ్య పోలింగ్ నిర్వహించేందుకు అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును ప్రశాంతంగా సద్వినియోగం చేసుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు.

# ఒంటిమిట్ట లో ప్రజల ఆశీస్సులతో టీడీపీ జెండా ఎగరేస్తాం





**ఒంటిమిట్ట ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)** అభివృద్ధి సంక్షేమమే మా అజెండామంచి కావాలి అనుకునే వారు కూటమి అభ్యర్థికి ఓటువేసి గెలిపించండిటిడిపి కి పడే ప్రతి ఓటు మండలం అభివృద్ధి కి దోహదం చేస్తుంది దక్షిణ అయోధ్యగా ఒంటిమిట్టను తీర్చి దిద్దే బాధ్యత మాదేసాలాబాద్ లో కూటమి నాయకుల ప్రచారంటిడిపి లో చేరినసాలాబాద్ ఎంపీపీ లక్ష్మీదేవి శ్రీనివాసులు రెడ్డి, కృష్ణారెడ్డి, 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక పసుపు కండువా కప్పుకున్న మాధవరం మాజీ ఎంపీటీసీ భోగ గీత టిడిపి లో భారీ చేరికలు అభ్యర్థికి మద్దతుగా కూటమి నాయకుల ప్రచారంజడ్పీటీసీ అభ్యర్థి తరుపున ముమ్మర ప్రచారం చేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు,కార్పొరేషన్ చైర్మన్లు రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి, గడప గడపకు వెళ్తున్న నాయకులు

# భౌగోళిక గుర్తింపుతోనే బహుళ ప్రాచుర్యం

**- పొందూరు ఆంధ్రా ఫైన్ ఖాదీలాభివృద్ధి సంస్థకు భౌగోళిక గుర్తింపునివ్వాలి**
**- ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమీషన్ సౌత్ జోన్ డిప్యూటీ సి.ఈ. ఓ మదన్ కుమార్ రెడ్డి**





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** భౌగోళిక గుర్తింపు తోనే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఏకైక సంస్థ ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంస్థ కు బహుళ ప్రాచుర్యం లభిస్తుందని ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమీషన్ ( కమీషన్ బెంగుళూర్ )సౌత్ జోన్ డిప్యూటీ సి.ఈ. ఓ మదన్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో ఉన్న ఏ.ఎఫ్. కె.కె సంఘాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఈ ఏడాది డిసెంబర్ జీఐ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పొందూరు ఖాదీ సంస్థకు ఖాదీ ప్రమోషనల్ గ్రాంట్ నుండి అవసరమైన పరికరాలు కొనుగోలుకు నగదు మంజూరు చేయనున్నామన్నారు. పొందూరు సన్నాఖాదీ వస్త్రాలను తిరుమలలో విక్రయించేందుకు దుకాణం ఏర్పాటుకు అనుమతి కోసం టీటీడీ చైర్మెన్ ,ఈ. ఓ లను సంప్రదించామని తెలిపారు. దేశంలో.ఖాదీ పరిశ్రమల అభివృద్ధికి గతంలో రూ. 10 వేల కోట్లతో ఉన్నత అధికారులకు ఓ పథకాన్ని రూపొందించారని ,అందులో పొందూరు ఖాదీకి ప్రత్యేక కేటాయింపులు ఉన్నాయన్నారు. సంబంధిత పథకం అమలు లోకి వస్తే పొందూరు ఖాదీ దిశ , దశ మారనుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కె.వి. ఐ.సి డైరెక్టర్ డాక్టర్ ఎస్. గ్రీప్ , ఎ.ఎఫ్. కె. కి సంఘ అధ్యక్షులు గుంటుకు కామేశ్వర ప్రసాద్,కార్యదర్శి దండా వెంకట రమణ పాల్గొన్నారు.

# ఘనంగా తండ్రీ కొడుకుల జన్మదిన వేడుకలు







**మంత్రి తనయుడు మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి లక్కిరెడ్డిపల్లి ఇంచార్జ్ యనమల మదన్ మోహన్ ఆధ్వర్యంలో**

**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి టౌన్ లోని టిడిపి మండల ప్రచార కార్యదర్శి, ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ్ కుమారుడు విష్ణువర్ధన్ రాయల్ ఒకేరోజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి, మండల టిడిపి యువ నాయకుడు యనమల మదన్మోహన్ తెలియజేశారు ముత్యాల నాగిరెడ్డి విష్ణువర్ధన్ రాయల్ను అక్షింతలు వేసి పెద్దలు దీవెనలు తీసుకున్నారు మీ అమ్మా నాన్నకు మంచి పేరు తీసుకురావాలని మంచిగా చదువుకోవాలని, ఆరోగ్యంతో సంతోషంగా దేవుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దీవించారు. ఈ సందర్భంగా మండల టిడిపి ఇన్చార్జ్ యనమల మదన్మోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో కష్టపడిన వారికి ఎల్లప్పుడు గుర్తింపు భరోసా ఉంటుందని మా నాయకుడు మాకు నేర్పించిన అడుగుజాడల్లో నడుస్తామని పేతు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో బిజెపి వెంకట్రామరాజు కావలి ఆంజనేయులు బాబు వెంకటకృష్ణ, ఫర్టిలైజర్ భాస్కర్ కృష్ణ, బాబు నాగరాజా రిజ్వాన్ అలీ, నాని రెడ్డి ,టీచర్ వెంకటేశ్వర్లు ఆదిముల సురేష్, క్లస్టర్ ఇంచార్జ్ ధన, బీసీ నాయకులు రౌతు శంకర్, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుడు జయరాజు సేవలు అద్భుతం జేజిఆర్ హాస్పిటల్‌లో ఘన సన్మానం



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి** విలేఖరి బి ఎస్ వి ప్రసాద్ అన్నవరం ఏవీ నగరం గ్రామానికి చెందిన బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, తొండంగి మండల ఆర్ఎంపి మాజీ అధ్యక్షులు మోరుకుర్తి జయరాజు అందిస్తున్న సేవలను జేజిఆర్ హాస్పిటల్ డాక్టర్ జోగా వీర బాలాజీ, డాక్టర్ జోగా శ్రీలత, రాష్ట్ర అధ్యక్షులు కరెళ్ళ గణపతి రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధన్యుని సత్యనారాయణ (కోటిబాబు) ఘనంగా సన్మానించారు. పిఠాపురం జేజిఆర్ హాస్పిటల్‌లో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రామీణ వైద్యుల సమావేశంలో ఈ సన్మానం జరిగింది. జయరాజు 25 ఏళ్లుగా పగలు-రాత్రి తేడా లేకుండా సేవలందిస్తున్నారని, కరోనా సమయంలో ఉచితంగా కూరగాయలు, భోజనాలు, మజ్జిగ, మంచినీరు పంపిణీ చేసి ప్రజలకు అండగా నిలిచారని రాష్ట్ర అధ్యక్షులు గణపతి రావు ప్రశంసించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు కూడా జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి యండపల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర అభివృద్ధి కమిటీ చైర్మన్ మల్లాడి ఈశ్వరరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్రపు వినోద్ కుమార్, గ్రంధి వెంకటరమణ, దాసు, సతీష్, డాక్టర్ వైయస్‌తో పాటు సుమారు 200 మంది గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో శ్రావణమాస శోభ

**- కరెన్సీ నోట్లతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** కార్తీకమాసం మూడవ శుక్రవారం పురష్కరించుకుని పొందూరు మండల కేంద్రంలో మార్కెట్ ఆవరణంలో వెలసియున్న శ్రీ కోదండ రామాలయంలో శ్రావణ మాస శోభ నెలకొంది. ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాథ ఆచార్యులు శ్రావణ మహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు , పూజలు అమ్మవారిని కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ ప్రత్యేక అలంకరణ భక్తులను ప్రత్యేకంగా ఆకట్టుకుంది. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అనంతరం పురోహితులు వేద మంత్రాలతో నిర్వహించిన సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో లలితా గ్రూప్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పర్యటనను విజయవంతం చేయండి

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాస్ కుమార్ రాజు**



**రాయచోటి ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ నూతనంగా చేపట్టిన సారథ్యం కార్యక్రమంలో భాగంగా ఈనెల 10వ తేదీన ఆదివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అన్నమయ్య జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాస్ కుమార్ రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం అయన మీడియాతో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని సమస్తాగతంగా బలోపేతం చేసే లక్ష్యంతో బిజెపి అధిష్టానం ఆదేశాల మేరకు సారథ్యం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యటిస్తూ పార్టీ నాయకులను కార్యకర్తలను కలుస్తూ పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే ఈనెల 10వ తేదీన అన్నమయ్య జిల్లాలో పర్యటించనున్నారని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాలలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పాల్గొంటారని,జిల్లా కేంద్రంలో జరిగే సారథ్యం ర్యాలీతో పాటు నాయకుల, కార్యకర్తల సదస్సులో కూడా పాల్గొంటారని ఆయన తెలియజేశారు. కావున బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మొట్ట మొదటి సారిగా అన్నమయ్య జిల్లాకు వస్తున్న సందర్భంగా జిల్లాలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు,సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## సాదిక్ పెట్రోల్ బంక్ తృతీయ వార్షికోత్సవంలో పాల్గొన్న అన్నమయ్య జిల్లా వైఎస్సార్ సిపి మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్



**రాయచోటి ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)** రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డు మార్గంలో నున్న హెచ్ పి పెట్రోల్ బంక్ తృతీయ వార్షికోత్సవంలో పాల్గొన్నారు అన్నమయ్య జిల్లా వైఎస్సార్ సిపి మైనార్టీ జిల్లా అధ్యక్షుకు బేపారి మహమ్మద్ ఖాన్. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ యాజమాన్యం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలోపాల్గొని ప్రజలకు అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమీర్ నూతనంగా ఏర్పాటు చేసిన సిఎమ్మార్ రైస్ ను వినియోగదారులకు నాణ్యమైన రైస్ ను అందించి వారీ మన్నలు వారి వ్యాపారం దిన దినదినాభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.

## మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

**ఎచ్చెర్ల ( పొందూరు ) , ప్రజా జ్యోతి న్యూస్ :** మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ చేసుకున్న ఘటన ఎచ్చెర్ల మండలాల బౌండరీ గల బురిడి కంచరాం గ్రామం లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే శ్రీ ధన శక్తి అమ్మవారి గుడికి వెళ్ళే గెడ్డ త్రోవలో నడిచి వెళ్తున్న యారబాటి సూరప్పమ్మ (75) అనే మహిళా పొందూరు మండలం బురిడి కంచరాం గ్రామం లో పొలం పనులు నిమిత్తం గెడ్డ త్రోవలో వెళ్తుండగా వెనుక నుండి సదరు వ్యక్తి ఆమెపై కారం చల్లి మెడలో ఉన్న రెండు పేటలు బంగారు తాడు సుమారు మూడు తులాలు బరువు ఉన్న తాడును చోరీ చేశారు. మెడలో తాడు తెంపుకుని వెళ్లిపోయినట్లు సూరప్పమ్మ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా ఆమె పిర్యాదు మేరకు ఎస్. ఐ సత్యన్నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# బదిలీ పై వెళ్లిన బ్యాంక్ మేనేజర్ శ్రీలతకు ఘనంగా సన్మానం



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలి లోనే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ బ్యాంక్ మేనేజర్ శ్రీలత బదిలీపై వెళ్లడంతో శుక్రవారం సాయంత్రం బ్యాంకు ఉద్యోగులు, ఖాతాదారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన బ్యాంక్ మేనేజర్ శ్రీలత మాట్లాడుతూ తుగ్గలి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ పరిధిలోనే వివిధ గ్రామాలకు చెందిన బ్యాంకు ఖాతాదారులు ,బ్యాంక్ అభివృద్ధి కోసం ఎంతో సహకరించారని, తాను కూడా రైతుల అభివృద్ధికి విరివిగా రుణాలు అందించి రైతుల అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. అలాగే బ్యాంకు ఉద్యోగులు కూడా ఎంతో సహకారం అందించారని అన్నారు. ఖాతాదారులు, బ్యాంక్ సిబ్బంది ఈ ప్రాంతం ప్రజలు అందించిన సహకారం ఎప్పటికీ మరువలేనని తెలిపారు . ప్రస్తుతం బ్యాంక్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన జలజ కుమారి మాట్లాడుతూ ఇక్కడ ఖాతాదారులు, బ్యాంక్ ఉద్యోగులు బదిలీపై వెళ్లిన మేనేజర్ శ్రీలతకు అందించిన సహకారం తనకు కూడా అందివ్వాలని, తను కూడా ఖాతాదారులకు సకాలంలో బ్యాంక్ సేవలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సురేష్, అసిస్టెంట్ మేనేజర్లు వెంకటేష్ స్వాతి బ్యాంక్ సిబ్బంది శ్రీనివాసులు, బిసీఎం లు పుల్లయ్య, రంగస్వామి, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకుని ఉదయం నుండి వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అభిషేకాలు,

ఆలయ పురోహితులు పైడిపల్లి ఫణి కుమార్ శర్మ.



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు 8** శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పోలవరం మండలం గోదావరి నది తీరాన కొలువైయున్న శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు, నిర్వహించినట్లు ఆలయ పురోహితులు పైడిపల్లి ఫణి కుమార్ శర్మ. తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకుని ఉదయం నుండి వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అభిషేకాలు, సహస్రనామ పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని సాయంత్రం భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయంలో లలితా సహస్ర పారాయణం చేసినట్లు తెలిపారు. గ్రామ శ్రేయస్సు కోసం , భక్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతిరోజు అమ్మవారికి లలితా సహస్ర పారాయణం ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని తెలిపారు. శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం చేసుకున్న భక్తులకు లక్ష్మీదేవి సిరి సంపదలు ఆయురారోగ్యాలు ఇచ్చి కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

సిపిఐ. జిల్లా కార్యవర్గ సభ్యులు పి.బాలు డిమాండ్



**బద్వేల్ ఆగస్టు 8 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో వెంకటరామయ్య అధ్యక్షతన వృత్తిదారుల సమావేశం జరిగింది ఈ సమావేశము నందు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం లోని వివిధ వృత్తిదారులకు ఇంటి స్థలాలు బంజరు భూములు కేటాయించడంతో పాటు ప్రత్యేకంగా రుణాలు మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం పేదలను ఆదుకోవడంలో చొరవ చూపాలని కోరారు. సిపిఐ రాష్ట్ర మహాసభలకు పెద్ద సంఖ్యలో వృత్తి దారులు అందర్నీ సమీకరించి ఒంగోలు నగరానికి తరలించెందుకు సంఘం నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కన్వీనర్ గా ఐ. వెంకట రామయ్య. కో కన్వీనర్ లుగా సుంకర శివ ప్రసాద్ రెడ్డి. కత్తి బాలసుబ్బయ్య. కమిటీ సభ్యులుగా ఓ. రవి. మార్తాల సుబ్బరాయుడు. కత్తి వెంకట్. సుంకర క్రాంతి . సుంకర శశి కుమార్. చప్పిడి సుబ్బారెడ్డి. లను కమిటీ గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చేతివృత్తి దారులు సంఘం జిల్లా నాయకులు పొంగూరు నాగరాజు. సిపిఐ రూరల్ కార్యదర్శి ఎన్. ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడి యాప్ ల పేరుతో సైబర్ నేరగాళ్ల మోసాలు

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మీ డబ్బు,మీ భద్రత జాగ్రత్తగా వ్యవహరించండి**
**తుగ్గలి, ఎస్సై బాల నరసింహులు**



**ప్రజా జ్యోతి తుగ్గలి** ఇటీవల ' వంటి పెట్టుబడి యాప్ లు, సోషల్ మీడియా, టెలిగ్రామ్ గ్రూపులు, వాట్సాప్ ద్వారా ప్రచారం చేస్తూ ప్రజలను సైబర్ నేరగాళ్ళు మోసం చేస్తున్న ఘటనలు ఇటీవల వెలుగులోకి వచ్చాయని ఎస్సై బాల నరసింహులు, శుక్రవారం తెలిపారు. అధిక లాభాలు వస్తాయనే ఆశ చూపిస్తూ ఈ యాప్ ల ద్వారా లక్షల రూపాయలు వసూలు చేసి అనంతరం మూసివేస్తున్నారు. మోసం చేసే విధానం ... యాప్ ల ద్వారా '100% లాభం, రోజుకి 3–5% రిటర్న్స్' వంటి వాగ్దానాలు. మొదట్లో చిన్న మొత్తాలపై లాభాలు చూపించి నమ్మకాన్ని కల్పించడం. ఆ పై పెద్ద మొత్తాలను డిపాజిట్ చేయమని ఒత్తిడి చేయడం. డబ్బు పంపిన తరువాత యాప్ లేదా వెబ్సైట్ పనిచేయకపోవడం. మోసగాళ్లు విదేశీ నంబర్లు, ఫేక్ డాక్యుమెంట్లు ఉపయోగించడం. పెట్టుబడులు చేసే ముందు సంబంధిత కంపెనీ లేదా యాప్ గుర్తించిందా అనే దాని పై పరిశీలించాలి '100% లాభం, నష్టమేం ఉండదు' వంటి ప్రకటనలు మోసపూరితమవే. టెలిగ్రామ్, వాట్సాప్ గ్రూపుల్లో వచ్చే పెట్టుబడి సూచనలను పూర్తిగా నమ్మవద్దు. ఎటువంటి అనధికారిక లింకులు లేదా యాప్ లలో డబ్బులు ట్రాన్స్ఫర్

## అన్నా,చెల్లెల అనుబంధానికి ప్రతి రూపం రక్షాబంధన్

రాఖీ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.



**రాయచోటి ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)** అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతి రూపం రక్షా బంధన్ అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డిఅన్నారు. మమతాను రాగాలకు, ప్రేమానురాగాలకు ప్రతీకగా రక్షాబంధన్ నిలుస్తుందన్నారు. సంస్కృతి, సాంప్రదాయ విలువలకు, పవిత్రతకు, సోదర ప్రేమ పటిష్టతకు నిదర్శనంగా, విజయానికి సంకేతమన్నారు. గత జగన్ ప్రభుత్వంలో మహిళా సంక్షేమం కోసం పెద్దపీట వేయడం జరిగిందని, మహిళలకు అన్ని రంగాలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత మాజీ సీఎం జగన్ కు దక్కుతుందన్నారు. రాఖీ పండుగ ప్రజల జీవితాలలో సుఖశాంతులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సంధర్భంగా నియోజక వర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

## ఉప ఎన్నిక ప్రచారంలో అభ్యర్థితో కలిసి ప్రచారం లో పాల్గొన్న రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు

వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇంటింటికి తిరిగి పార్టీ అభ్యర్థి అద్దులూరి ముద్దుకృష్ణారెడ్డిని గెలిపించాలని కోరిన మంత్రివర్యులు.

మంత్రి గారితో పాటు ప్రచారంలో పాల్గొన్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు



**ఒంటిమిట్ట ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)** శుక్రవారం రోజు ఉదయం గంగ పేరూరు గ్రామం,చిన్న కొత్తపల్లి నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు, జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉదయం నుండి టిడిపి అభ్యర్థితో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఒంటిమిట్టలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోసం నాయకులంతా సమన్వయంతో కలిసి పనిచేయాలి స్థానికంగా ఉండే నాయకులు పార్టీ బలపర్చిన అభ్యర్థిని గెలిపించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఉంది...ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల అభ్యర్థి మరియు మండల గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వ జడ్పీటిసి అభ్యర్థి తో కలిసి ప్రచారం లో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు

మలకాట్ పల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి పార్టీ అభ్యర్థి అద్దులూరి ముద్దుకృష్ణారెడ్డిని గెలిపించాలని కోరిన మంత్రి మండిపల్లి



**ఒంటిమిట్ట ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)** ఒంటిమిట్ట మండలం, సాలాబాద్ గ్రామ పంచాయతీ, మలకాట్ పల్లి హరిజనవాడల నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు, జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు టిడిపి అభ్యర్థితో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. స్థానికంగా ఉండే నాయకులు పార్టీ బలపర్చిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఉంది...ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల అభ్యర్థి మరియు మండల గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్ రామనాతి రవికుమార్ వివాహ వేడుకల

వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలంలోని ఎద్దులదొడ్డి గ్రామంలో శుక్రవారం ఫీల్డ్ అసిస్టెంట్ రామనాతి రవికుమార్ వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైనరాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర వధూవరులను ఆశీర్వదించారు. అలాగే తెలుగుదేశం నాయకులు ,వెంకటపతి, బీసీ వెంకటస్వామి, తిరుపాల్ నాయుడు, శ్రీనివాస్ గౌడ్,మరేళ్ళ వెంకట రాముడు, శభాష్ పురం మోహన్, ఏపీవో హేమ సుందర్, ఉపాధి హామీ సిబ్బంది వివిధ గ్రామాలకు చెందిన రాజకీయ పార్టీల నాయకులు హాజరై వధూవరుల ఆశీర్వదించారు

## చెరువులకు సంబంధించిన పైప్ లైన్ కానీ వాల్స్ కానీ గ్రామాలలోనీ ప్రజలు పైపులు పగలగొట్టిన ఒక వాల్ నుండి మరొక వాల్ మార్చిన ప్రభుత్వము కఠినమైన చర్యలు తీసుకుంటుంది

పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్



**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ నియోజకవర్గం పరిధిలోని 68 చెరువులకు సంబంధించిన పైప్ లైన్ కానీ వాల్స్ కానీ గ్రామాలలోనీ ప్రజలు పైపులు పగలగొట్టిన ఒక వాల్ నుండి మరొక వాల్ మార్చిన ప్రభుత్వము కఠినమైన చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని చెరువులకు నీళ్లు వచ్చే పైప్ లైన్ కు ఎటువంటి నష్టం వాటిల్లకుండా రైతులు చూసుకోవాలని అన్నారు. మన గ్రామ చెరువుల్లో నీళ్లు ఉంటే పశువులకు మరియు సాగు తాగునీటికి ఇబ్బందులు ఉండవని దానితోపాటు భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. కావున 68 చెరువులకు సంబంధించిన పైపులకు కానీ వాల్స్ కు కానీ ఎటువంటి నష్టం కలగచేయకూడదని అలా కలగచేస్తే ప్రభుత్వం తీసుకుని కఠినమైన చర్యలకు బాధ్యులవుతారని తెలియజేశారు.

# వాల్మీకి బోయల ఎస్టీ విషయంలో ఎన్డీఏ మద్దతు కోరిన ఏపీవీబీఎస్

ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయలను జాబితాలో చేర్చడానికి సహకరించండి
రాజ్యాంగ ఉల్లంఘన జరిగిన అంశంలో పార్లమెంట్ సాక్షిగా న్యాయం చేయాలి అని కోరిన ఏపీవీబీఎస్
వాల్మీకి బోయల పైన రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా, కేంద్ర గిరిజన శాఖ కమిషన్ శాఖల యొక్క సహకారం అందించాలని డిమాండ్
మోసపోయిన వాల్మీకి జాతికి ఇకనైన న్యాయం చేయండి అని వినతి
ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి
ఎన్డీఏ ప్రభుత్వం వాల్మీకి బోయలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి
– అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ, రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం (ఏపీవీబీఎస్).

**ప్రజా జ్యోతి పత్తికొండ** ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయలకు న్యాయం చేయాలని ఎన్డీఏ ప్రభుత్వ కేంద్ర మంత్రులను, ముఖ్య నాయకులను ఢిల్లీ లో మర్యాదపూర్వకంగా కలిసి వివరించిన ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం (ఏపీవీబీఎస్) రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ. ఆంధ్రా రాష్ట్రంలో అత్యంత మోసపోయిన జాతి వాల్మీకి బోయ జాతి అని 2017లో అప్పటి టిడిపి ప్రభుత్వ సమయంలో గవర్నర్ ప్రసంగం మరియు మద్దతుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సత్యపాల్ కమిటీ రిపోర్ట్ మరియు కారెం శివాజీ గారి "ఏపి ఎస్సీ, ఎస్టీ కమిషన్" నివేదికల ఆధారంగా తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి పంపడం జరిగింది. ఆ తర్వాత వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 2023 లో వన్ మ్యాన్ కమీషన్, ఎస్టీ కమీషన్ రిపోర్ట్స్ తో ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపింది, ఆ తరువాత కేంద్రం కొన్ని కామెంట్స్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి రెండు సార్లు వెనక్కు పంపడంతో సమస్య అలానే ఉంది అని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి నాయుడు మంత్రులకు వివరిస్తూ వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ లోని వాల్మీకి బోయలు షెడ్యూల్డ్ తెగగా గుర్తించడానికి కేంద్రం నిర్ణయించిన, కావాల్సిన సామాజిక లక్షణాలను, లోకూరు కమిటీ ప్రమాణాలను, ప్రభుత్వం నిర్ణయించే ప్రమాణాలను పూర్తిగా సంతృప్తి పరుస్తారు అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కమిషన్లు చెబుతున్నాయి అని, రాష్ట్ర ప్రభుత్వం మద్దతు తెలిపినా కానీ కేంద్రంలో రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్



ఇండియా (ఓఆర్జిఐ), గిరజన శాఖ కమిషన్(ఎస్సీఎస్టి) వారు ఏదో ఒక క్వెరీ పెట్టి ఈ ప్రక్రియను ఆపుతున్నారు అని, తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి వివరణ పంపాలి అని ఇప్పటికీ 10 ఏళ్ల కాల యాపన చేశారు అని, రాజ్యాంగ ఉల్లంఘన జరిగి మోసపోయిన వాల్మీకి బోయలకు తప్పకుండా న్యాయం చేయాలని ప్రస్తుతం కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నందుకు చొరవ తీసుకుని పార్లమెంట్ సాక్షిగా ఆమోదించి ఎస్టీ జాబితాలో చేర్చాలి అని కేంద్ర గిరిజన శాఖ మంత్రి జువాల్ ఓరామ్ ను, కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్ ను, పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతపురం



పార్లిమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ సహకారంతో టీడీపీ పార్లిమెంట్ సభ్యులు అందరిని మరియు తదితర పార్టీల నాయకులను పార్లిమెంట్ లో కలిసి సమస్య వివరించి, వినతి పత్రం అందజేయడం జరిగింది. రాజ్యాంగ ఉల్లంఘన, ప్రాథమిక హక్కులు కోల్పోయి మోసపోయిన వాల్మీకి బోయ జాతికి న్యాయం జరిగేలా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీవీబీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు వాల్మీకి అర్జున్, బాబు నాయుడు వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్, రాజు, రమేష్, అనంతపురం జిల్లా అధ్యక్షులు మాధవయ్య, ప్రధాన కార్యదర్శి తలారి ఆదినారాయణ, గౌరవ అధ్యక్షులు అంకె రామలింగమయ్య, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, ఆలూరు యువజన విభాగం అధ్యక్షుడు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట సాలాబాద్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు



ఏ గ్రామానికి వెళ్లిన గజమాలలతో, మంగళ వాయిద్యాలతో, బాణసంచాలతో భారీగా స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు మరియు ప్రజలు



**ఒంటిమిట్ట ఆగస్టు 08 ప్రజా జ్యోతి** ఒంటిమిట్ట మండలం, సాలాబాద్ గ్రామం,కాలనిలలో జడ్పిటిసి ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంటిమిట్ట మండల ఎంపీపీ అక్కి లక్ష్మి దేవి గారితో పాటు తిప్పల వెంకట కృష్ణారెడ్డి మరియు చింతం శ్రీనివాసరెడ్డి కుటుంబాల ఆధ్వర్యంలో వైసీపీని వీడి టిడిపిలోకి చేరిక పలువురు వైసిపి నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు.. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ జడ్పిటిసి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ఓట్లు అడిగారు

# బాపట్ల జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు కలెక్టర్ ఆదేశాలు విస్తృత చర్యలు ముమ్మరం

**బాపట్ల ఆగస్టు 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించడంతో, జిల్లా యంత్రాంగం యుద్ధ స్థాయిలో పనులు కొనసాగిస్తోంది. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, సచివాలయాల పరిధిలో సమన్వయంతో పలు శుభ్రత కార్యక్రమాలు ముమ్మరంగా అమలవుతున్నాయి. మురుగునీటి తొలగింపు, చెత్త సకాలంలో నిర్వాహణ, నిల్వ నీటి వనరులపై ఆయిల్ బాల్స్ వేసి దోమల పెరుగుదలను అడ్డుకునే చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఫాగింగ్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తూ, కాలువలు, డ్రైనేజీలు శుభ్రపరిచే పనులు జరుగుతున్నాయి. అదేవిధంగా సంక్షేమ హాస్టళ్లలో, పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీటి నిల్వలపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి, పరిశుభ్రమైన నీరు అందుబాటులో ఉండేలా అధికారులు కృషి చేస్తున్నారు. విద్యార్థులకు, వసతి గృహాల సిబ్బందికి వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, ముసుగు వాడకం, శుభ్రపరిచిన నీటిని మాత్రమే తాగడం వంటి జాగ్రత్తలు సూచిస్తున్నారు.గ్రామ, పట్టణాల్లో మైక్ ప్రకటనలు, పోస్టర్లు, అవగాహన ర్యాలీల ద్వారా ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నారు. జ్వరం, తలనొప్పి, కళ్ల నొప్పి, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కలెక్టర్ మురళి మాట్లాడుతూ,సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు





పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యత ఇస్తేనే వ్యాధులను అరికట్టగలము అని ప్రజలను కోరారు.

## ఒంటిమిట్ట మండల టిడిపి నాయకులు కార్యకర్తలు బూత్ ఇన్చార్జిలతో సర్వసభ్య సమావేశమైన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు

పోలింగ్ రోజున పోలింగ్ శాతం పెంచే విధంగా ఓటర్ల అందరిని ఓటు వేసేందుకు బూత్ కు వచ్చేలా చూడాలి..



**ఒంటిమిట్ట ఆగస్టు 08 ప్రజా జ్యోతి** ఒంటిమిట్ట మండలం హరిత హోటల్ నందు టిడిపి నాయకులు మరియు బూత్ ఇన్చార్జిలతో సమావేశమైన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ రోజున బూతులలో కూర్చునే ఏజెంట్లకు ఎటువంటి భయం లేకుండా ప్రజల దగ్గర ఓటు వేయించి పోలింగ్ శాతం పెంచేలా చూడాలని దిశా నిర్దేశం చేశారు..

## గంగ పేరూరు ఎస్సీ కాలనీ గ్రామ ప్రజలతో రచ్చబండ నిర్వహించి, గుడి నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు



**ఒంటిమిట్ట ఆగస్టు 08 ప్రజా జ్యోతి** ఒంటిమిట్ట మండలం, గంగ పేరూరు గ్రామం, ఎస్సీ కాలనీలో జడ్పిటిసి ఉప ఎన్నికలలో భాగంగా రచ్చబండ నిర్వహించి అక్కడి ప్రజలకు అవసరమైన సిమెంట్ రోడ్డు, గుడి నిర్మిస్తానని హామీ ఇచ్చిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు.. ఈ సందర్భంగా జడ్పిటిసి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు..

## యువకుడి బొటనవేలు కొరికేసిన కానిస్టేబుల్



**వీరబల్లి ఆగస్టు 08 ప్రజా జ్యోతి** వీరబల్లి మండలం అన్నమయ్య జిల్లా ఈడిగపల్లె లో నివాసం ఉంటున్న వీరబల్లి శివకుమార్ కొడుకు వినోద్ కుమార్ బొటన వేలును అదే ఊరిలో నివాసం ఉంటున్న వీరబల్లి దయానందం కుమారుడు వెంకటేశ్వర్లు అతని కొడుకు వినయ్, ఇద్దరూ కలిసి వినోద్ కుమార్ పై విచక్షణ రహితంగా దాడి చేసి వినోద్ కుమార్ కారుని వెంకటేశ్వర్లు కుమారుడు వినయ్ పగలగొట్టగా అతని తండ్రి వెంకటేశ్వర్లు వినోద్ కుమార్ బొటనవేలుని కొరికి వేశాడు, వీరబల్లి వెంకటేశ్వర్లు ప్రస్తుతం విజయవాడలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు, ఈ గొడవ విషయమై వినోద్ కుమార్ పోలీస్ స్టేషన్కు వెళ్లి కంప్లైంట్ ఇవ్వగా వీరపల్లి వెంకటేశ్వర్ల అతని కుమారుడిపై వీరబల్లి ఎస్ఐ గారు కంప్లైంట్ నమోదు చేసుకున్నారు

## రాయచోటిలో పదిన జరగనున్న సారథ్యం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**మదనపల్లె ఆగస్టు 08 ప్రజా జ్యోతి** రాయచోటిలో10న జరగనున్న సారథ్యం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ మదనపల్లె అసెంబ్లీ కన్వీనర్ భగవాన్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ రాయచోటిలో జరగనున్న సారద్యం కార్య క్రమానికి మొదటిసారి హాజరై పార్టీబలోపేతం చేయనున్నట్లు తెలిపారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర సంఘటనమంత్రి మధుకర్జి ముఖ్యఅతిథులుగా హాజరౌతారన్నారు. కార్యక్రమం విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేంద్ర కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్, సీనియర్ నాయకులు బండి ఆనంద్, పట్టణ అధ్యక్షులు మఠం కిరణ్ కుమార్, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు పిల్ల స్వామి నాయక్, బిజెపి నాయకులు నారాధరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన

కేదారి మంగ గారిని పరామర్శించి ఆర్థిక సహాయం



**కాకినాడ ఆగస్టు 8 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన కేదారి శేఖర్ తల్లి మంగ ఇటీవల చేతికి ఆపరేషన్ చేయించుకున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సీపీ నాయకులు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మురళిరాజు మంగ కి 5,000 ఆర్థిక సహాయం అందజేసి, వారి కుటుంబానికి ఏ కష్టమైనా అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో కోలా తాతబాబు, జువ్వల దొరబాబు, దొడ్డిపట్ల కృష్ణతో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అలీ బాబా నలభై దొంగలకు కేసీఆర్ కుటుంబానికి తేడా లేదు

కానీ వాళ్ళంతా ప్రతివ్రత లేరు అన్నట్టు మాట్లాడుతున్నారు
కేసీఆర్ కుటుంబం అవినీతికి ప్రొఫెసర్లు
ఖజానా దోచేయడం ఎలా అనే దాంట్లో ఎక్స్ పర్ట్ లు కేసీఆర్ కుటుంబ సభ్యులు
అడ్డంగా దోచి..నంగా నాచి మాటలు మాట్లాడుతున్నారు
దొంగలముటలోని సబ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి మరీ సుద్దపూస మాటలు
కొత్త ప్రభాకర్ రెడ్డి నువ్వు నీ ఆస్తి పంచు.. మొగోడివ్ అనిపించుకో
దొంగలు మీరు.. నిందలు మాకా..?
టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గ రెడ్డి




**హైదరాబాద్ :** రాష్ట్రాన్ని దొరికిందల్లా అంచనాలకు లేకుండా దోసేశారు కేసీఆర్ కుటుంబం అని,అలీ బాబా నలభై దొంగల కు కేసీఆర్ కుటుంబానికి తేడా లేదు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గ రెడ్డి విమర్శించారు.శుక్రవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లడుతు దొంగలముటలోని సబ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి వాళ్ళంతా ప్రతివ్రత లేరు ప్రతివ్రత లేరు అన్నట్టు మరీ సుద్దపూస మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేసారు.. కేసీఆర్ కుటుంబం అవినీతికి ప్రొఫెసర్లని, అవినీతిని ఏలా చేయాలో నేర్పడం లో వారు దిట్ట అన్నారు. ఖజానా దోచేయడం ఎలా అనే దాంట్లో ఎక్స్ పర్ట్ లు కేసీఆర్ కుటుంబ సభ్యులుఅడ్డంగా దోచి..నంగా నాచి మాటలు మాట్లాడుతున్నారు దొంగలముటలోని సబ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి మరీ సుద్దపూస మాటలు విని కార్యకర్తల మీటింగ్ లో ఎమోషన్ అయ్యా.. అది నా బలహీనత అని,కొత్త ప్రభాకర్ రెడ్డి..నా క్యారెక్టర్ ను అంచనా వేయలేవు,జగ్గారెడ్డి గురించి ఎవరిని అడిగినా చెప్తారు నా క్యారెక్టర్...నీ క్యారెక్టర్ కి తేడా చాలా ఉంది నీ దగ్గర ఉన్నంత ఆస్తి నాకు ఉంటే... రైతులకు పంచె వాణ్ణి అని అన్నారు.నా టైం బాగుంది వెయ్యి కోట్లు సంపాదించినా... జనం కి పంచుతానీవెంత...నీ జీవితం ఎంత.. నా వెంట్రుక కు కూడా పనికి రావు నువ్వు కొత్త ప్రభాకర్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో జగ్గారెడ్డి ఫైర్ ఐనారు.నీవెంత... నీ జీవితం ఎంత..?నా వెంట్రుక కు కూడా పనికి రావు నువ్వు.మంత్రులు ప్రజలకు ఏదైనా చేద్దాం అంటే డబ్బులు ఎక్కడ ఉన్నాయి...మొత్తం నాకేశారు..నాశనం చేశారుజగ్గారెడ్డి గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడు. గరిబుల చుట్టూ నేను తిరుగుత . ప్రభాకర్ రెడ్డి చుట్టూ ఎవరు తిరుగుతరు. కేసీఆర్ కి పైసలు ఇవ్వాలి... బి ఫార్మ్ తెచ్చుకోవాలి ప్యాకేజీ ఇవ్వాలి బీ ఫారం తెచ్చుకోవాలి నువ్వు నేను నీలాగా ప్యాకేజీ లీడర్ కాదు నీ తిరుగ బి ఫార్మ్ కొనుక్కొని వచ్చిన నాయకుణ్ణి కాదుఅలీబాబా 40 దొంగల్లో ప్రభాకర్ ఒకడుకాళేశ్వరం లక్ష కోట్లలో 30 శాతం వేసుకున్న.. 30 వేల కోట్లు తినేసి ఉంటారుహరీష్ రావు ప్రాజెక్టు దగ్గర అందుకే పడుకున్నాడుదమ్ముందా ప్రభాకర్ రెడ్డి సమాధానం చెప్పు అని అవాల్ విసిరారు. దొంగలు మీరు.. నిందలు మాకా..?ఫాల్త్ మాటలు మాట్లాడుతున్నావుమీ పార్టీ తిరుగ మాది ప్రైవేటు కంపెనీ అనుకున్నావా..?ఔటర్ లీజుకు ఇచ్చి అందులో కొడితివిఅప్పులు తెచ్చి... అప్పుల్లో కూడా కమిషన్ కూడా కొట్టేశారుఎవ్వడు అట్లా చేయడు...కానీ ఃఖీూ వాళ్లు చేశారుఇసుక మాఫియం..అడ్డగోలుగా సంపాదించారు. లిక్కర్...పెద్దమ్మ గుడి కమాన్ నుండి మొదలుపెడితే మాదాపూర్ దాకా రోడ్డుకు లెఫ్ట్.. రైట్ రాత్రి 2 గంటల వరకు లొల్లి. పబ్బు.. లిక్కర్ దందా నే . నేను పోలీసులను అడిగితే కేటీఆర్ బావమరిది....సంతోష్ లది అని చెప్పారు రోడ్డుకు లెఫ్ట్ కేటీఆర్ బామ్మర్ది .. రైట్ సంతోష్ సుట్టాలది దందా..? నువ్వు మొగోడివ్ ఐతే....దీనిపై మాట్లాడు . కేసీఆర్ నీ తిట్టాలని లేకుండే ఇవాళ . కానీ ప్రభాకర్ రెడ్డి నన్ను తిట్టి... కేసీఆర్ నీ తిట్టించావు.కేసీఆర్ కూతురు ది పెద్ద దుకాణం . డిల్లీ లో దుకాణం తెరిచింది . కేజ్రీవాల్ కథ ముగించేసింది . డాన్ ల కంపనీ అయ్యింది కేసీఆర్ కుటుంబం అంత కాంగ్రెస్ వాళ్ళు దోచుకోవడానికి ఏముంది... ఏం మిగిల్చిండు కేసీఆర్భూ కబ్జా లో కేసీఆర్ కుటుంబం ఎక్స్ పర్ట్. చెరువులు కూడా మిగిల్చలేదు. రేవంత్ రెడ్డి నీ ఎంత సతాయించారు ఈ కొడుకులు . రేవంత్..జగ్గారెడ్డి ఇద్దరిని సతాయించారు కేసీఆర్ . మేము ఇద్దరం కేసీఆర్ కుటుంబానికి ...... కాబట్టు . రేవంత్ అలా చేస్తే హార్ట్ ఎటాక్ లు వస్తాయిరేవంత్ రెడ్డి బెడ్ రూం లకు జోరించారు పోలీసుల నీ ఇంట్లో పోలీసులు జొర్రితే ఎట్లా ఉండేది మీకు. కేసీఆర్ చేసిన దౌర్జన్యం లో రేవంత్ జీరో కూడా చేయడం లేదు . రేవంత్ మిమ్మల్ని కొడుతున్నాడా...తిడుతున్నాడా..? కొత్త ప్రభాకర్ రెడ్డి నువ్వు నీ ఆస్తి పంచు.. మొగోడివ్ అనిపించుకో నేను పంచడం లో మొగొన్ని కేసీఆర్ అరాచకాలు బయటా పెట్టాలని రేవంత్ ఆలోచన కాంగ్రెస్ లైన్ అది బీజేపీ వాళ్ళ మాటలు పట్టించుకోవద్దు . సమస్త మతాల కాపాడేది రాహుల్ గాంధీ కుటుంబం గాంధీ కుటుంబం నీ బీజేపీ వెంట పడుతూనే ఉంది కరెన్సీ మీద గాంధీ బొమ్మ లేకుండా చేయాలి అనేది బీజేపీ లైన్ బీజేపీ వాళ్ళది అంత బ్లాక్ మెయిల్ దందా ఎవడు ఎప్పుడూ దొరుకుతాడా అని చూస్తారు

# భవిష్యత్తులో రాష్ట్రంలో దేశంలో కెసిఆర్ కీలకపాత్ర పోషిస్తారు



**వనపర్తి :** అచ్చంపేట నియోజవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ విస్తృత సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కె.సి.ఆర్ 25ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో అవమానాలు,ఓడిదుడుకులు,రాజకీయ సంక్షోభాలు తట్టుకొని తెలంగాణ ప్రయోజనాలు కాపాడుతూ పార్టీని ఆకాశమంత ఎత్తులో నిలిపారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఓడిదుడుకులు ఉంటాయని అంతమాత్రానికి భయపడిపోయి పార్టీని వీడితే వారూ రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నట్లే అని స్పష్టం చేశారు. పార్టీని కాపాడేది కార్యకర్తలు మాత్రమే నాయకులు కాదని కార్యకర్తల బలమే పార్టీకి శ్రీరామరక్ష అని ఆయన అన్నారు. అచ్చంపేట నాయకులు,కార్యకర్తలు స్పూర్తిని చాటినారని స్వచ్ఛందంగా సమావేశం పెట్టుకొని ఎవ్వరు వెళ్ళినా మాకు కె.సి.ఆర్ నాయకత్వమే శిరోధార్యం అని చెప్పి నిలబడ్డారాని ప్రశంసించారు. త్వరలో మరిన్ని సమావేశాలు,శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసి ఒక్కో మండలం ఒకరం ఇంచార్జ్ తీసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగిస్తామని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు మోసపోయారని రైతు భరోసా, రైతు రుణ మాఫీ,రైతుకూలీలకు రైతు భరోసా,అత్తకూడలకు 2500, పింఛన్లు 4000అంటే నమ్మి ఆశపడ్డారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొత్తవి ఇచ్చేవి దేవుడు ఎరుగు ఉన్న సంక్షేమ పథకాలు తొలగించారని,600రోజులలో రైతులు 600మంది ఆత్మహత్యలు చేసుకున్నారని విమర్శిం చారు. కృష్ణా, గోదావరి నది జలాలు సముద్రములో వృథాగా పోతుంటే నిలువరించలేని రేవంత్ సర్కార్ సన్నాసి సర్కార్ అని ఘాటుగా విమర్శించారు. యూరియా కొరత,కరెంట్ కోత,కొనుగోలు కోతలతో రేవంత్ కోతల పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. ఒక్క నాయకుడు పోతే వందలాది నాయకులను తయారు చేసే సత్తా కె.సి.ఆర్ కి ఉందని,నాయకులు కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా పని చేయాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశములో మాజీ ఎమ్మెల్యే మర్రి.జనార్ధన్ రెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మద్దూరు మండలంలో జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మిక పర్యటన

**సిద్దిపేట :** మద్దూరు మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెంటెన్స్ రిజిస్టర్ వెరిఫై చేసి మెడికల్ ఆఫీసర్ డా. రజిత లీవ్ లెటర్ జిల్లా వైద్య శాఖ అధికారులకు పంపించి సెలవు తీసుకున్నట్లు తెలపగా డిప్యూటీ డి ఎం అండ్ ఎచ్ ఓ కీ ఫోన్ లో మాట్లాడి నిజనిర్ధారణ చేసి అనుమతి లేనిదే సెలవు మంజూరు చేయవద్దని ఆదేశించారు. ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ మెడికల్ ఆఫీసర్ మాత్రమే ఓ పి రిజిస్టర్ రాయాలని నర్సులు రాస్తూ మీరే మెడిసిన్ లు ఇవ్వకూడదని హేచ్చరించారు. ఆయుష్ డాక్టర్ నాజ్య తో మాట్లాడుతూ మండలంలో చేస్తున్న ఆక్టివిటీస్ గురించి అడిగారు. ల్యాబ్ గదినీ వెరిఫై చేస్తూ రోజు వారిగా ఎన్ని పరీక్షలు నిర్వహిస్తారనీ ఆరా తీశారు. స్టోర్ గదిలో పరిశీలిస్తూ పలు రకాల మెడిసిన్ లను చెక్ చేశారు కాలం చెల్లిన మెడిసిన్ లను వాడకూడదని ఎల్లప్పుడూ పరిశీలిస్తూ ఉండాలని ఆదేశించారు.మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 21 ఇండ్లు శాంక్షన్ కి 21 గ్రౌండింగ్ అయ్యాయని ఏం పి ఓ కలెక్టర్ కి తెలిపారు. నిర్మాణంలో ఉన్న చిలుక లక్ష్మి ఇంటిని పరిశీలిస్తూ ఇంజనీర్ అధికారులు బేస్ మెంట్ పూర్తయిన ఫోటోలు తీసుకున్న పేమెంట్ రాలేదని అడగ్గా ఏలాంటి సాంకేతిక సమస్యలు లేకుంటే అతి త్వరలో మీ అకౌంట్లో జమవుతాయని తెలిపారు. మోతే చంద్రమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తూ బేస్మెంట్ పూర్తి మొదటి విడత పేమెంట్ వచ్చినట్లు కలెక్టర్కు తెలిపారు. ఇంటి నిర్మాణం వేగంగా పూర్తి చేసి గృహప్రవేశం చేయాలని సూచించారు.మండలంలోని లద్నూరు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనికి చేశారు. మధ్యాహ్నం 12:00 గంటలు అయిన కూడా పిఎచ్ సి లో డాక్టర్ సుదీర్ రాజు తప్ప డాక్టర్లు అర్జున్ రాజు, మహేందర్ లు గైర్హాజరు పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ కంటి వైద్య డాక్టర్ భాస్కర్ రెడ్డి రిజిస్టర్ లో సంతకం పెట్టీ ఫీల్డ్ లో వెళ్లినట్లుగా తెలపగా ఫోన్ వీడియో కాల్ లో ఫీల్డ్ లో లేకుండా బయట ఉన్నట్లు గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎం అండ్ ఎచ్ ఓ కీ ఫోన్ చేసి గైర్హాజరైనా డాక్టర్లు, కంటి డాక్టర్ పైన విచారణ జరిపి కఠిన యాక్షన్ తీసుకోవలసిందిగా అలాగే ఇద్దరు స్టాఫ్ నర్సు డిప్యూటేషన్ లు రద్దు చెయ్యాలని డిఎంఅండ్ఎచ్ఓ కీ ఫోన్ చేసి ఆదేశించారు. గ్రామస్తులు గ్రామంలో ఫైలేరియా బారిన పడిన వారి సంఖ్య పెరుగుతున్నందున ఫైలేరియా క్యాంపు నిర్వహించాలనీ కలెక్టర్ ని కోరగా వెంటనే స్పందించి ఫైలేరియా క్యాంపు తప్పనిసరిగా పెట్టిస్తానని పిహెచ్సిలో ఫైలేరియాకు సంబంధించి మందులు అందుబాటులో ఉంటాయని హామీ ఇచ్చారు. 24/7 అందుబాటులో ఉండాలని బయోమెట్రిక్ అటెండెన్స్ పెట్టాలని పలువురు గ్రామస్తులు కలెక్టర్ కి పిటిషన్ అందజేశారు. వైద్యం చేయడం లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తప్పకుండా యాక్షన్ తీసుకుంటానని గ్రామస్తులకు కలెక్టర్ తెలిపారు. అలాగే పిఎచ్ సి లో మేజర్– మైనర్ రిపేర్లు వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.మద్దూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి అప్లికేషన్లో డిస్పోజల్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏలాంటి కేసులు పెండింగ్లో ఉన్నాయో ఆన్లైన్లో పరిశీలించారు. డిస్పోజల్ ప్రక్రియ వేగంగా చేయాలని తాసిల్దార్ ను ఆదేశించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ రహీమ్, ఏంపిఓ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు




## విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలి

– విద్యుత్ శాఖ ఏఈఈ శివకుమార్



**బద్వేల్ ఆగస్టు 08 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గోపవరం మండలంలోని శ్రీనివాసపురం, గానుగపెంట, పిపి కుంట సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈఈ శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏఈఈ శివకుమార్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు సబ్ స్టేషన్ లో మరమ్మతలు నిర్వహించడం జరుగుతుందని కావున ఇందుకు విద్యుత్ వినియోగదారులు అందరు కూడా సహకరించాలన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట నుండి విద్యుత్ అంతరాయం లేకుండా యధావిధిగా సరఫరా ఉంటుందని వారు తెలియజేశారు, కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు, వ్యాపారస్తులు అందరు కూడా విద్యుత్ అంతరాయానికి సహకరించాలని వారు తెలియజేశారు

## వివాహ వేడుకలో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఆశీర్వాదం




**కాకినాడ ఆగస్టు 8 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గం పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలు సత్య కృష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన నల్లా కొండయ్య నాయుడు కుమార్తె వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా వధూవరులను ఆశీర్వదించారు.

## పులివెందుల జడ్పిటిసి ఎన్నికల ప్రచారానికి బద్వేల్ టిడిపి నాయకులు హాజరు.



**గోపవరం ఆగస్టు 8( ప్రజా జ్యోతి న్యూస్)** పులివెందుల ఎన్నికల ప్రచారానికి బద్వేల్ నుండి టిడిపి నాయకులు హాజరయ్యారు. జెడ్పిటిసి ఉప ఎన్నిక కు ప్రచారానికి బద్వేల్ టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి అలాగే కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూరి నారాయణ రెడ్డి కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి. బీటెక్ రవి. వీళ్ళందరూ ఈరోజు మెట్నతలపల్లె గ్రామంలో టిడిపి అభ్యర్థుల లతా రెడ్డి కి మద్దతుగా ప్రచార చేసుకుంటూ సైకిల్ గుర్తుకే ఓటు వెయ్యాలని. మంచి మెజార్టీతో గెలిపించాలని. ప్రజలు ను కోరారు. లతా రెడ్డి కి మద్దతుగా 20 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన వ్యక్తులకు బీటెక్ రవి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకే ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుచున్నాము. లతా రెడ్డి గారిని గొప్ప మెజార్టీతో గెలిపించ మని. మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాం. ఆయన అన్నారు

## వంతెన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల :** మండలం సంగేమ్ ఏకిన్పూర్ గ్రామాల మధ్యలో వాగు పై గత ప్రభుత్వం వంతెన నిర్మాణం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి నాసిరకం నిర్మాణానికి పూనుకుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆరోపించారు .. గతంలో అసంపూర్తి నిర్మాణం చేయడం సమీపంలోనే అశాస్త్రీయంగా చెక్ డ్యాములు నిర్మించడం వల్ల నిర్మాణం పూర్తికాకముందే పిల్లర్ కృంగిపోయిందని ఇకముందు ఇలాంటి వి జరగకుండా చూడాలని కృష్ణారావు అన్నారు.ఇలాంటి అవకతవకలు జరగకుండా ఉండాలని రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి కోసం కోటిన్నర రూపాయలు మంజూరు చేసిందని కృష్ణారావు అన్నారు.. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా కాకుండా నిజాయితీగా పని చేయాలని అధికారులను కోరారు..

## కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛత బంధన్ - స్వచ్ఛ రాఖీ

**కోరుట్ల:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పట్టణంలో కల్లూరు రోడ్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు, మెప్మా సిబ్బంది తమ వంతు బాధ్యతగా పరిసర ప్రాంతాలలో ఉన్న దుకాణాలకు వెళ్లి దుకాణదారులకు రాఖీలు కట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించాలని, తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని వారికి అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ నిషేధిస్తామని వారిచే వాగ్దానాలు చేపించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్, మేనేజర్ శ్రీనివాస్,డి.ఈ సురేష్, అకౌంటెంట్ ఆఫీసర్ శివ కుమార్ లకు స్వచ్ఛ రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కోరుట్ల మున్సిపల్ పరిధిలో పూర్తిస్థాయిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించాలన్నారు. ప్రతి ఒక్క దుకాణదారుడు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు.లేనిపక్షంలో అట్టి దుకాణం పై జరిమానాలు విధించబడతాయిని కమిషనర్ హెచ్చరించారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో శ్రావణమాస వేడుకల్లో వరలక్ష్మి వ్రతాలు

**కోరుట్ల :** పట్టణంలోని ఆదర్శ నగర్ లోని శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాస వేడుకల్లో భాగంగా అమ్మవారికి వరలక్ష్మి వ్రతాలు ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీ పెరుంబుదూరి శ్రీనివాసా చార్యులు మాట్లాడుతూ శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మి వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం వరలక్ష్మి దేవత విష్ణు మూర్తి భార్య హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మి దేవిని కొలుస్తారు.. ఈ పూజలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మి పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు.. ముఖ్యంగా మంచి భర్త కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద భూమి శిక్షణ ప్రేమ కీర్తి శాంతి సంతోషం శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం మిగిలిన లక్ష్మి పూజల కంటే వరలక్ష్మి పూజ శ్రేష్టమని శాస్త్ర వచనం శ్రీహరికి ఇష్టమైన పైగా విష్ణువు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణమాసంలో ఈ వ్రతం చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయంటారు..

# బిజినెస్

# దేశంలో డేటా భద్రతకు అయ్యే సగటు ఖర్చు రూ. 22 కోట్లు



దేశంలో డేటా ఉల్లంఘనలకు సంబంధించి కంపెనీలు చేసే ఖర్చు గణనీయంగా పెరిగిందని ఓ నివేదిక వెల్లడించింది. 2025లో సగటున ఒక్కో సంస్థ చేసే ఖర్చు 13 శాతం పెరిగి రూ. 22 కోట్లకు చేరుకుందని, గతేడాది ఇదే సమయంలో ఈ వ్యయం రూ. 19.5 కోట్లుగా ఉందని గురువారం ప్రకటనలో టెక్ దిగ్గజం ఐబీఎం తెలిపింది. అయితే, ఉల్లంఘనలు జరగకుండా డేటా భద్రత కోసం అయ్యే ఖర్చులు పెరిగినప్పటికీ, కృత్రిమ మేధ(ఏఐ) భద్రత ఇప్పటికీ బలహీనంగానే ఉందని ఐబీఎం నివేదికలో పేర్కొంది. ఫిషింగ్, వ్యక్తిగత సమాచారాన్ని సేకరించేందుకు మోసపూరిత మెసేజ్ లేదా మెయిల్ వంటి ఘటనలే ఎక్కువగా జరుగుతున్నాయని, మొత్తం సైబర్ దాడుల్లో వీటి వాటాయే 18 శాతం ఉందని నివేదిక తెలిపింది. దీని తర్వాత థర్డ్ పార్టీ అమ్మకాలు, సరఫరా హామీ మోసాలు 17 శాతం, వ్యవస్థలపై దాడి 13 శాతంగా ఉన్నాయి. దేశంలో రీసెర్చ్ రంగాలు ఇలాంటి డేటా ఉల్లంఘనలను ఎదుర్కొనేందుకు ఎక్కువ ప్రభావితం అవుతున్నాయని నివేదిక స్పష్టం చేసింది. ఈ రంగంలోని సంస్థలు దీనికోసం అత్యధికంగా రూ. 28.9 కోట్ల వరకు ఖర్చు చేస్తుండగా, రవాణా పరిశ్రమ రూ. 28.8 కోట్లు, పారిశ్రామ రంగం రూ. 26.4 కోట్లను ఖర్చు చేస్తున్నాయి. మరోవైపు, ఏఐ విస్తృతంగా వాడుకలో ఉన్న నేపథ్యంలో, దాదాపు 60 శాతం సంస్థలు ఇంకా ఏఐ పాలసీని సిద్ధం చేసుకోలేదని, కొన్ని కంపెనీలు అటువంటి పాలసీని అభివృద్ధి చేస్తున్న దశలో ఉన్నాయని నివేదిక తెలిపింది. చాలా కంపెనీలు మళ్లీ అవకాశం ఉండదనే హడావుడిలో ఏఐని ఉపయోగించడంపై దృష్టి సారించాయి కానీ ఏఐ భద్రత, పాలసీని దాటవేస్తున్నాయని అభిప్రాయపడింది. వ్యాపార కార్యకలాపాల్లో ఏఐని విరివిగా వాడుతున్నప్పటికీ, భద్రత, పాలసీ విషయంలో కంపెనీలు వెనుకబడిపోతున్నాయని ఐబీఎం ఇండియా, దక్షిణాసియా టెక్నాలజీ వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథ్ రామస్వామి అన్నారు.

## 'యూనివర్సల్ లైసెన్స్' పొందిన ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్




స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటివరకు ఈ విభాగంలో ఉన్న ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్(ఏయూఎస్ఎఫ్‌బీ) ఇకపై పూర్తిస్థాయిలో వాణిజ్య బ్యాంకుగా మారనుంది. దీనికి సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) ఏయూఎస్ఎఫ్‌బీకి యూనివర్సల్ లైసెన్స్ మంజూర్ చేసింది. దీంతో గత దశాబ్ద కాలంలోనే తొలిసారి ఈ లైసెన్స్ పొందిన బ్యాంకుగా నిలిచింది. దేశంలో పనిచేస్తున్న 11 చిన్న ఫైనాన్స్ బ్యాంకులలో అతిపెద్దదైన ఏయూ బ్యాంక్ గురువారం 'సూత్రప్రాయంగా' ఆమోదం పొందింది. ఇది బ్యాంకు ప్రయాణంలో ఒక మైలురాయిగా ఉండనుంది. దీనివల్ల దేశంలోని ఇతర చిన్న బ్యాంకులు కూడా పెద్ద బ్యాంకులుగా మారడానికి తలుపులు తెరుస్తుంది. ఇప్పటికే ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు కూడా యూనివర్సల్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నాయి. చివరిసారిగా 2014లో ఆర్‌బీఐ బంధన్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ(ఇప్పుడు ఐడీఎఫ్‌సీ ఫస్ట్) బ్యాంకులకు ఈ తరహా బ్యాంకింగ్ లైసెన్స్ మంజూరు చేసింది. కేంద్ర బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం, కనీస నికర విలువ రూ. 1,000 కోట్లతో పాటు ఇతర నిర్దిష్ట ప్రమాణాలు కలిగి ఉన్న లిస్టెడ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు సాధారణ, కమర్షియల్ బ్యాంకుల తరహాలో సేవలందించేందుకు అర్హత సాధిస్తాయి.

## ఎల్ఐసి ఫలితాలు ఆకర్షణీయం




దేశంలోనే అతిపెద్ద బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 4 శాతం వృద్ధితో రూ.10,957 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.10,544 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.1,14,230.23 కోట్ల నికర ప్రీమియం ఆదాయం చోటు చేసుకోగా.. గడిచిన క్యూ1లో 4.7 శాతం పెరిగి రూ.1,19,618.41 కోట్లకు చేరింది. కొత్త వ్యాపారం 20.75 శాతం పెరిగి రూ.1,944 కోట్లుగా నమోదయ్యింది. "ఏడాదికేడాదితో పోల్చితే నూతన వ్యాపారం భారీగా పెరిగింది. మరోవైపు వ్యయ నిష్పత్తి 10.47 శాతం తగ్గింది." అని ఎల్ఐసి సిఇఒ, ఎండి ఆర్ దొరైస్వామి తెలిపారు. 2025 జూన్ ముగింపు నాటికి ఎల్ఐసి ఆస్తుల నిర్వహణ విలువ (ఏయుఎం) 6.47 శాతం పెరిగి రూ.57.05 లక్షల కోట్లకు చేరింది. భారత స్థూల బీమా వ్యాపారంలో 63.51 శాతం మార్కెట్ వాటాతో ఈ రంగంలో ఆధిక్యతను కలిగి ఉన్నట్లు ఎల్ఐసి వెల్లడించింది. గడిచిన జూన్ త్రైమాసికంలో కొత్తగా వ్యక్తిగత సెగ్మెంట్‌లో 30,39,709 పాలసీలను విక్రయించింది. గతేడాది ఇదే త్రైమాసికంలోని 35,65,519 పాలసీలతో పోల్చితే 14.75 శాతం పెరుగుదల నమోదయ్యిందని ఎల్ఐసి తెలిపింది.

## జీవితకాల గరిష్ఠాలకు చేరిన బంగారం



దేశీయంగా మరోసారి బంగారం ధరలు రికార్డు గరిష్ఠాలను చేరాయి. అమెరికా ప్రభుత్వం భారత దిగుమతులపై 25 శాతం అదనపు సుంకాన్ని ప్రకటించిన తర్వాత పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడులపై ఆసక్తి చూపడంతో అంతర్జాతీయంగా పసిడికి గిరాకీ ఊపందుకుంది. ఈ క్రమంలోనే దేశీయంగా కూడా గురువారం ధరలు రూ.3,600 పెరిగి రికార్డు స్థాయిలో రూ.1,02,620కి చేరుకున్నాయి. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పసిడి పది గ్రాములు రూ. 1,02,620(అన్ని పన్నులు కలిపి) జీవితకాల గరిష్ఠ స్థాయికి చేరుకుంది. హైదరాబాద్ మార్కెట్లోనూ దాదాపు ఇంతే ఉంది. ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల బంగారం రూ. 94,000కు చేరుకుంది. వెండి ధరలు సైతం కిలో రూ. 1,500 పెరిగి రూ. 1,14,000కి చేరుకున్నాయి(అన్ని పన్నులు కలిపి). దీనికి ప్రధానంగా ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న వాణిజ్య ఉద్రిక్తతలే కారణమని పరిశీలకులు చెబుతున్నారు. ముఖ్యంగా భారత్‌పై అమెరికా అదనపు సుంకాన్ని ప్రకటించడంతో రెండు దేశాల మధ్య పరిస్థితులు మరింత ముదిరాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ అన్నారు. చిప్ దిగుమతులపైనా 100 శాతం సుంకాలు ఉంటాయని ట్రంప్ బెదిరించడంతో బంగారానికి గిరాకీ ఒక్కసారిగా పెరిగింది. వీటికి తోడు అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల కోత, డాలర్ విలువ క్షీణత వంటి అంశాలు కూడా దోహదపడ్డాయి. ఫలితంగా గ్లోబల్ మార్కెట్లలో ఔన్స్ బంగారం 3,379.15 డాలర్లకు చేరుకుంది.

## 4,600 ఉద్యోగులను తొలగించిన పేటీఎం




ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 4,600 మంది ఉద్యోగులను తొలగించినట్టు ప్రకటించింది. గురువారం కంపెనీ విడుదల చేసిన తన వార్షిక నివేదిక ప్రకారం, 2023-24లో కంపెనీలో మొత్తం 43,960 మంది ఉద్యోగులు ఉన్నాయని, 2024-25 నాటికి ఇది 39,368కి తగ్గించినట్టు పేర్కొంది.సంస్థను మరింత లాభదాయకంగా, చురుగ్గా కార్యకలాపాలు నిర్వహించే వ్యూహాత్మక ప్రయత్నంలో భాగంగా ఉద్యోగుల సంఖ్యను తగ్గించినట్టు కంపెనీ వివరణ ఇచ్చింది. సిబ్బంది తగ్గించే ఈ నిర్ణయం కారణంగా కంపెనీ రూ. 651 కోట్ల వరకు ఖర్చులను తగ్గించేందుకు వీలైంది. ఈ అంశంపై పేటీఎం వ్యవస్థాపకుడు, సీఈఓ విజయ్ శేఖర్ శర్మ మాట్లాడుతూ. పెట్టుబడుల ఉపసంహరణ, వ్యాపారాల తగ్గింపు వంటి కఠిన నిర్ణయాల వల్లనే ఉద్యోగుల సంఖ్యను తగ్గించాం. కంపెనీ ఖర్చులను తగ్గించుకుంటూనే, కొత్త అవకాశాల్లో పెట్టుబడుల కోసం కృషి చేస్తున్నట్టు వాటాదారులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. మొత్తం ఉద్యోగల సంఖ్యను తగ్గించినప్పటికీ, పేటీఎం తన నెట్‌వర్క్‌ను విస్తరించడానికి ఇప్పటికీ తన సేల్స్ విభాగంలో పెట్టుబడులను కొనసాగిస్తోందని శర్మ వెల్లడించారు.

# స్పోర్ట్స్

# ఐదింటిలో ఒక్కటే భేష్.. ఆ నాలుగు అంతంత మాత్రమేనట!



ఈమధ్యే ముగిసిన అండరన్స్ - టెండూల్కర్ ట్రోఫీలో వికెట్ బ్యాటర్లకే అనుకూలించడం గమనించాం. 'బజ్ బాల్' ఆటకు తగ్గట్టు బ్యాటర్లకు ఉపకరించే పిచ్‌లు రూపొందించడం చూసి క్యూరేటర్స్‌పై మండిపడ్డారు మాజీ ఆటగాళ్లు. తాజాగా అంతర్జాతీయ క్రికెట్ మండలి సైతం ఐదు టెస్టులు జరిగిన పిచ్‌లకు రేటింగ్స్ ఇచ్చింది. ఇందులో ఒకే ఒకటి బాగుందని తెలిపింది. భారత్, ఇంగ్లండ్ జట్లు తొలి టెస్టు ఆడిన లీడ్స్ వికెట్ మాత్రమే 'చాలా బెస్ట్' అని ఐసీసీ వెల్లడించింది. మిగతా నాలుగు పిచ్‌లు పర్లేదని రేటింగ్స్ ఇచ్చింది. అండర్సన్ %-% టెండూల్కర్ ట్రోఫీకి వేదికైన ఐదు పిచ్‌లకు శుక్రవారం ఐసీసీ రేటింగ్స్ ప్రకటించింది. లీడ్స్‌లోని హెడింగ్లేలో జరిగిన తొలి టెస్టు వికెట్ చాలా బాగుందని, ఔట్ ఫీల్డ్ కూడా చక్కగా ఉందని ఐసీసీ తెలిపింది. బర్మింగ్‌హమ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ పిచ్ సంతృప్తికరంగానే ఉందని, ఔట్‌ఫీల్డ్ చాలా బెటర్‌గా ఉందని చెప్పింది. లార్డ్స్ పిచ్ సంతృప్తికరంగానే ఉందని చెప్పిన ఐసీసీ ఔట్‌ఫీల్డ్‌కు 'వెరీ గుడ్' రేటింగ్ ఇచ్చింది. మాంచెస్టర్ పిచ్‌కు కూడా పర్లేదని.. ఔట్‌ఫీల్డ్ కూడా బాగుందని తెలిపింది ఐసీసీ. చివరిదైన ఓవల్ వికెట్‌కు మాత్రం ఐసీసీ ఇంకా రేటింగ్స్ ఇవ్వాల్సి ఉంది.

### ఆరు నుంచి నాలుగుకు

ఐసీసీ 2023 వరకూ పిచ్‌లకు ఆరు విధాల రేటింగ్స్ ఇచ్చేది. 'చాలా బాగుంది', 'బాగుంది', 'సాధారణం', 'సాధారణం కంటే తక్కువ', 'అధ్వానం', 'అసలెంత మాత్రం పనికిరాదు'.. అని రేటింగ్స్ ఇస్తూ ఉండేది. అయితే.. రెండేళ్ల నుంచి 'చాలా బాగుంది', 'సంతృప్తికరంగా ఉంది', 'సంతృప్తికరంగా లేదు', 'ఆటకు పనికి రాదు' అని నాలుగు రకాల రేటింగ్స్‌ను ప్రకటిస్తోంది.

### 2-2తో సిరీస్ సమం

బ్యాటింగ్ ఫ్రెండ్లీ పిచ్‌లు రూపొందించడం ఇంగ్లండ్ బోర్డుకు పరిపాటి. భారత జట్టును కూడా ఇలానే దెబ్బతీయాలనుకున్నారు ఇంగ్లండ్ క్యూరేటర్లు. చివరిదైన ఓవల్ టెస్టుకు మాత్రం పచ్చికతో కూడిన బౌన్సీ పిచ్ రూపొందించారు. కానీ, శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టీమిండియా సంచలన ఆటతో సిరీస్ సమం చేసింది. ఇంగ్లీష్ ఆటగాళ్లకు దీటుగా ఆడుతూ భారత క్రికెటర్లు సైతం శతకాల మోత మోగించారు. నిర్ణయాత్మక ఓవల్ టెస్టులో సిరాజ్ తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు, రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసి చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. దాంతో, తొలిసారి ఇరుదేశాల దిగ్గజాల పేరుతో నిర్వహించిన అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీని 2-2తో సిరీస్ పంచుకున్నాయి భారత్, ఇంగ్లండ్.

## తొక్కిసలాట ఎఫెక్ట్.. బెంగళూరులో వరల్డ్ కప్ మ్యాచ్‌లు లేనట్టేనా..!




ఈ ఏడాది మహిళల వన్డే వరల్డ్ కప్ మ్యాచ్‌లపై సందిగ్ధత నెలకొంది. భారత, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీ కోసం ఎంపిక చేసిన వాటిలో చిన్నస్వామి స్టేడియం ఉండడమే అందుకు కారణం. జూన్ 4 తొక్కిసలాట జరిగిన తర్వాత నుంచి ఇప్పటివరకూ ఈ మైదానంలో క్రికెట్ ఊసే లేదు. పదకొండు మంది అభిమానుల మృతికి కారణమైనందుకు కర్నాటక క్రికెట్ సంఘానికి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (%చీూజ%) ఇవ్వడానికి పోలీసులు నిరాకరిస్తున్నారు. దాంతో, ఆగస్టు 11 నుంచి జరగాల్సిన మహారాజా టీ20 టోర్నీ సైతం చిన్నస్వామి నుంచి మైసూర్‌కు తరలిపోయింది. ఈ పరిస్థితుల్లో బెంగళూరులో కాకుండా ఇతర నగరాల్లో వరల్డ్ కప్ మ్యాచ్‌లు జరపాలనే ఉద్దేశంతో ఉన్నాయి ఐసీసీ, బీసీసీఐ. మహిళల వన్డే వరల్డ్ కప్ పదమూడో సీజన్ సెప్టెంబర్ 30న మొదలు కానుంది. దాదాపు 12 ఏళ్ల తర్వాత మహిళల వరల్డ్ కప్ టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. కాబట్టి అయితే.. సింహభాగం మ్యాచ్‌లు ఇండియాలోనే జరిపేలా షెడ్యూల్ విడుదల చేసింది ఐసీసీ. ఇండియాలోని నాలుగు స్టేడియాల్లో.. లంకలోని ఒక స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణకు ఆమోదం తెలిపింది. ఈసారి టైటిల్ కోసం ఎనిమిది జట్లు పోటీ పడుతున్నాయి. భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లు 'నువ్వానేనా' అన్నట్టు తలపడనున్నాయి. సెప్టెంబర్ 30న జరుగబోయే ఆరంభ పోరులో బంగ్లాదేశ్‌తో భారత జట్టు తలపడనుంది. తొలి సెమీ ఫైనల్ అక్టోబర్ 29న గువాహటి లేదా కొలంబోలో, రెండో సెమీస్ అక్టోబర్ 30న బెంగళూరులో జరగాలి. కానీ, ఎన్‌ఓసీ వస్తే తప్ప చిన్నస్వామిలో మ్యాచ్‌లు జరగడం అసాధ్యం. దాంతో.. రెండో సెమీఫైనల్ వేదిక మారే అవకాశముంది. రెండు రోజుల విరామం అనంతరం నవంబర్ 2 న విజేత ఎవరో తేలిపోనుంది. ఐసీసీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. చిన్నస్వామి స్టేడియం(బెంగళూరు)/ వేదిక మారే అవకాశముంది. ఏసీఏ స్టేడియం(గువాహటి), హోల్కర్ మైదానం(ఇండోర్), ఏసీఏ-వీడీసీఏ స్టేడియం(విశాఖపట్టణం)లో, కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియం మెగా టోర్నీ మ్యాచ్‌లకు వేదిక కానుంది. 2022లో విజేతగా నిలిచిన ఆస్ట్రేలియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా అడుగుపెట్టనుంది.

## పాక్‌తో వన్డే సిరీస్‌కు ముందు వెస్టిండీస్ జట్టుకు బిగ్ షాక్



స్వదేశంలో పాకిస్తాన్‌తో ఇవాల్టి నుంచి (ఆగస్ట్ 8) ప్రారంభం కాబోయే 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు ముందు వెస్టిండీస్ జట్టుకు భారీ షాక్ తగిలింది. ఆ జట్టు కీలక పేసర్ మాథ్యూ ఫోర్డ్ నిన్న ట్రైనింగ్ సెషన్ సందర్భంగా గాయపడ్డాడు. అతని భుజం రీలొకేట్ అయినట్లు తెలుస్తుంది. దీంతో అతను సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఫోర్డ్‌కు ప్రత్యామ్నాయంగా విండీస్ క్రికెట్ బోర్డు 21 ఏళ్ల బౌలింగ్ ఆల్‌రౌండర్ జోహన్ లేన్‌కు పిలుపునిచ్చింది. లేన్ ఇటీవల వెస్టిండీస్-ఏ జట్టు తరఫున విశేషంగా రాణించాడు. లేన్ తన స్వల్ప దేశవాలీ కెరీర్‌లో 12 లిస్ట్-ఏ మ్యాచ్‌లు ఆడి 13 వికెట్లు తీశాడు. బ్యాటింగ్‌లో 17.71 సగటున 124 పరుగులు చేశాడు. లేన్ ఇప్పటివరకు ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడలేదు. వెస్టిండీస్‌కు 2027 వన్డే వరల్డ్‌కప్‌కు నేరుగా అర్హత సాధించాలంటే పాక్‌తో ఈ సిరీస్ చాలా కీలకం. ఈ సిరీస్‌లో గెలిస్తే ఆ జట్టు వరల్డ్‌కప్ డైరెక్ట్ క్వాలిఫికేషన్ అవకాశాలు మెరుగవుతాయి. ఈ సిరీస్‌కు ?ముందు విండీస్ పాక్‌కు టీ20 సిరీస్ కోల్పోయింది. 3 మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను పాక్ 2-1 తేడాతో గెలుచుకుంది. పాక్‌తో తొలి వన్డే భారతకాలమానం ప్రకారం ఇవాళ రాత్రి 11:30 గంటలకు ప్రారంభమవుతుంది. రెండో వన్డే ఆగస్ట్ 10, మూడో వన్డే ఆగస్ట్ 12న జరుగనున్నాయి. మూడు వన్డేలు ట్రినిడాడ్‌లోని బ్రియాన్ లారా స్టేడియంలో జరుగనున్నాయి.

**పాక్‌తో వన్డే సిరీస్‌కు అప్‌డేట్ చేసిన వెస్టిండీస్ జట్టు:**
షాయ్ హోప్ (కెప్టెన్), జ్యువెల్ ఆండ్రూ, జెడియా బ్లేడ్స్, కీసీ కార్టీ, రోస్టన్ చేజ్, జస్టిన్ గ్రీవ్స్, అమీర్ జాంగూ, షమర్ జోసెఫ్, బ్రాండన్ కింగ్, ఎవిన్ లూయిస్, గుడకేష్ మోటీ, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, జేడెన్ సీల్స్, రొమారియో షెపర్డ్, జోహన్ లేన్ము



## ఆ టీమ్‌కు రామ్ చరణ్ స్పెషల్ విషెస్.. వైరలవుతోన్న పెద్ది షాట్!

ఏపీలో క్రికెట్ క్రీడా సమరానికి అంతా సిద్ధమైంది. ఇవాల్టి నుంచి ఏపీఎల్ టోర్నీ ప్రారంభం కానుంది. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ నేటి నుంచే క్రికెట్ ఫ్యాన్స్‌ను అలరించనుంది. ఈ సందర్భంగా మెగా హీరో ఆ టీమ్‌కు ప్రత్యేకంగా విషెస్ తెలిపారు. విజయవాడ సన్ షైనర్స్ టీమ్‌కు అల్ ది బెస్ట్ చెప్పారు. దీంతో పాటు పెద్ది మూవీలోని క్రికెట్ షాట్‌ను రీ క్రియేట్ చేసిన వీడియోను పంచుకున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. మైత్రి మూవీ మేకర్స్ యాజమాన్యంలో విజయవాడ సన్ షైనర్స్ టీమ్ లీగ్‌లో పాల్గొంటొంది. ఈ సీజన్‌లో మొత్తం ఏడు జట్లు ఆడనున్నాయి. మెగా హీరో రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సనా డైరెక్షన్‌లో నటిస్తున్నారు. వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రానికి పెద్ది అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. రూరల్ క్రికెట్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఇందులో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమాను సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ పతాకంపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కాగా.. ఈ ఏడాది ఏప్రిల్లో పెద్ది మూవీ గ్లింప్స్ విడుదల చేశారు. శ్రీరామనవమి సందర్భంగా విడుదల చేయగా.. రామ్ చరణ్ కొట్టిన క్రికెట్ షాట్ ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. క్రికెట్‌లో డిఫరెంట్ షాట్‌ను అభిమానులకు పరిచయం చేశారు. ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు.




## ఓటీటీలోకి ‘కొత్తపల్లిలో ఒకప్పుడు’.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?

‘కేరాఫ్ కంచరపాలెం’, ‘ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య’ లాంటి చిత్రాలతో సూపర్ హిట్‌లను అందుకున్న నిర్మాత ప్రవీణ పరుచూరి మెగాఫోన్ పట్టి దర్శకురాలిగా తెరకెక్కించిన చిత్రం ‘కొత్తపల్లిలో ఒకప్పుడు’ దగ్గుబాటి రానా ఈ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరించగా.. పరచూరి విజయ్ ప్రవీణ ఆర్ట్స్ బ్యానర్‌పై గోపాలకృష్ణ పరుచూరి %ు% ప్రవీణ పరుచూరి నిర్మించారు. ఈ సినిమాతో మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోనెలను వంటి నూతన నటీనటులు వెండితెరకి పరిచయం అవ్వగా.. ఈ చిత్రం జూలై 18న ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో నడిచింది. అయితే ఈ చిత్రం తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక ‘ఆహా’ లో ఈ సినిమా ఆగష్టు 22 నుంచి విడుదల కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అది 1997 నాటి కొత్తపల్లి అనే మారుమూల గ్రామం కథ. ఊరి ప్రజలకు అప్పులిచ్చి, వడ్డీలతో పీడించేవాడు అప్పన్న (రవీంద్ర విజయ్). అతని దగ్గరే పనిచేసే రామకృష్ణ (మనోజ్ చంద్ర), ఆ ఊరి జమీందార్ రెడ్డి (బెనర్జీ) మనవరాలు సావిత్రి (మౌనిక)ని చిన్నతనం నుంచే ప్రేమిస్తాడు. అయితే, తన ప్రేమను ఆమెకు చెప్పే క్రమంలో అతనికి మరో అమ్మాయితో బలవంతంగా పెళ్లి ఫిక్స్ అవుతుంది. మరోవైపు, అప్పన్న ఆకస్మిక మరణం తర్వాత ఆ ఊరిలో ఎలాంటి మార్పులు చోటు చేసుకున్నాయి? రామకృష్ణ సావిత్రిని పెళ్లి చేసుకోవడానికి ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నాడు? అప్పన్న పట్ల ఆ ఊరి జనానికి ఉన్న భయం అపారమైన భక్తిగా ఎలా మారింది? అప్పన్నకు, రెడ్డికి మధ్య ఉన్న వైరం ఏమిటి? అసలు చివరికి రామకృష్ణ ఎవరిని పెళ్లి చేసుకున్నాడు? వంటి ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



## నాగశౌర్య సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ విడుదల

నాగశౌర్య హీరోగా నటిస్తున్న కొత్త సినిమా ‘బ్యాడ్ బాయ్ కార్తీక్’ నుంచి మొదటి సాంగ్ తాజాగా విడుదలైంది. ఇందులో హీరోయిన్‌గా ‘విధి యాదవ్’ కనిపించనుంది. దర్శకులు గౌతమ్ వాసుదేవ్ మీనన్, వైవీఎస్ చౌదరి, శ్రీను వైట్ల వద్ద దర్శకత్వం విభాగంలో పని చేసిన రామ్ దేశిన (రమేశ్) ఈ చిత్రం ద్వారా దర్శకునిగా పరిచయమవుతున్నారు. పలు విజయవంతమైన చిత్రాలకు సహ రచయితగా చేసిన రామ్ దేశిన అద్భుతమైన కథతో యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీతో రానున్నారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్‌పై శ్రీనివాసరావు చింతలపూడి ఈ సినిమా నిర్మిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్, సాయికుమార్, సముద్ర ఖని, మైమ్ గోపి తదితరులు ఇందులో నటిస్తున్నారు. తాజాగా విడుదలైన ‘నా మావ పిల్లనిత్తానన్నాడే..’ పాటను కాసర్ల శ్యామ్ రచించగా.. హరిప్రియ, కారుణ్య ఆలపించారు. హారిస్ జైరాజ్ సంగీతం అందించారు.



## 41 ఏళ్ల వయసులో ఇరగదీస్తోన్న హీరోయిన్

ఇప్పుడు ఓటీటీలో సత్తా చాటుతుంది ఓ 41 ఏళ్ల హీరోయిన్. థియేటర్లలో కాకుండా ఆమె నటించిన చిత్రాలు, వెబ్ సిరీస్ మొత్తం సూపర్ హిట్టయ్యాయి. ఇప్పుడు అందం, అభినయంతో ఓటీటీ ప్రపంచంలో తనకంటూ ఓ పేరు సంపాదించుకుంది. సేక్రెడ్ గేమ్స్, పార్చ్, క్రిమినల్ జస్టిస్ వంటి షోలతో ఆమె రికార్డ్స్ బద్దలుకొట్టింది. విభిన్నమైన కంటెంట్.. వైవిధ్యమైన పాత్రలతో నటిగా ప్రశంసలు అందుకుంటుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ఆ హీరోయిన్ పేరు సుర్వీన్ చావ్లా. ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో రాబోతున్న అంధేరా చిత్రంలో కనిపించనుంది. ఈ మూవీ ఆగస్ట్ 14 నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రీమియర్ కానుంది. రాఘవ్ దర్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో ప్రియా బాపట్, కరణవీర్ మల్హోత్రా , ప్రజక్తా కోలి ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. ఇందులో సుర్వీన్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. అంతకు ముందు నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ అయిన మాండ్లా మర్డర్స్ సిరీస్ లో అనన్య భరద్వాజ్ పాత్రలో అద్భుతమైన నటనతో కట్టిపడేసింది. ఈ సంవత్సరం, క్రిమినల్ జస్టిస్ సీజన్ 4 లో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంది. రానా నాయుడు సీజన్ 2 లోనూ నటించింది. గత కొన్ని సంవత్సరాలుగా ఆమె రంగ్‌బాజ్, సేక్రెడ్ గేమ్స్, పార్చ్ వంటి ఓటీటీ ప్రాజెక్టులలో కనిపించింది. ఇప్పుడు డిజిటల్ ప్రపంచంలో ఓటీటీలలో వచ్చే సినిమాలు, వెబ్ సిరీస్ లకు మరింత ఆదరణ లభిస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా సుర్వీన్ చావ్లా తన అందం, సహజమైన నటనతో కట్టిపడేస్తుంది. ఈ డిజిటల్ ప్రపంచంలో ఈ అమ్మడు తనకంటూ గుర్తింపు సంపాదించుకుంది.



## నాని ‘ద ప్యారడైజ్’ ఫస్ట్ లుక్ చూశారా?

సినిమా సినిమాకు వైవిధ్యం చూపిస్తున్న నాని.. ఇప్పుడు మరోసారి క్రేజీ పాత్రతో రాబోతున్నాడు. ‘దసరా’ ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్రస్తుతం నాని ‘ద ప్యారడైజ్’ మూవీ చేస్తున్నాడు. ఇదివరకే ఈ చిత్రం నుంచి గ్లింప్స్ రిలీజైంది. కాకపోతే నాని ఫేస్ రివీల్ చేయలేదు. ఇప్పుడు పూర్తిగా ముఖాన్ని చూపిస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. అలానే పాత్ర పేరుని కూడా బయటపెట్టారు. ఫుల్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ‘ప్యారడైజ్’లో నాని.. రెండు జడలతో కనిపించబోతున్నాడు. ఈ పాత్రకు జడల్ అనే పేరు ఫిక్స్ చేశారు. ఈ క్రమంలోనే తాజాగా ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. వారం పది రోజుల క్రితమే దీన్ని సోషల్ మీడియాలో పంచుకోవాలనుకున్నారు. కానీ ‘కింగ్డమ్’ రిలీజ్, తర్వాత సినీ కార్మికుల సమ్మె కారణంగా వాయిదా పడింది. ఇప్పుడు ఎ?ట్టకేలకు షేర్ చేశారు. ఇందులో నాని సరసన కాయదు లోహర్ హీరోయిన్ అని రూమర్స్ వస్తున్నాయి. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. అలానే హిందీ నటుడు రాఘవ్ జుయెల్ విలన్ కాగా.. మోహన్ బాబు, బాబు మోహన్ ప్రతినాయక పాత్రల్లో కనిపించబోతున్నారని టాక్. అనిరుధ్ సంగీతమందిస్తున్నాడు. ఇప్పటికే గ్లింప్స్ కోసం ఇచ్చిన మ్యూజిక్ ఎంత వైరల్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వచ్చే ఏడాది మార్చి 26న మూవీ పాన్ ఇండియా వైడ్ థియేటర్లలోకి రానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com